నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
గురువారం | అక్టోబర్ 24.2024 | www.navatelangana.com

ఆర్టీసీ కార్మికులకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ ఆర్టీసీ డిపోలో రాఖీ పౌర్ణమి, దసరా పండగల సందర్భంగా ప్రతిభావంతంగా విధులు నిర్వహించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపినందుకు ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు బుధవారం డిప్యూటీ ఆర్ఎం (ఆపరేషన్) మాధవి కార్మికులందరికీ బహుమతులు పంపిణీ చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు కండక్టర్లకు, డ్రైవర్లకు, సిబ్బందికి నగదు ప్రోత్సాహకాలు అందించారు. రాబోయే రోజుల్లో దీపావళి పండుగ, శుభ ముహూర్తాలు ఉన్న నేపథ్యంలో ఇదే స్ఫూర్తి కొనసాగించి డిపోను ముందు ఉంచాలని సిబ్బందికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, ఎంఎఫ్ సునీత, వాహిద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతన కార్యదర్శులుగా ఎన్నిక

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో జరిగిన సీపీఐ(ఎం) 15వ శాఖ మహాసభల అనంతరం మహాసభల్లో శాఖ కార్యదర్శిగా దండు నాగరాజు, అలుగుబెల్లి లింగారెడ్డి, నంద్యాల నర్సిరెడ్డి సహాయ కార్యదర్శులుగా మాదగోని సైదులు,వీరనేని శంకర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపైన పేదల పక్షాన నిలబడి పోరాడుతామన్నారు.గ్రామ అభివృద్ధి కోసం, పార్టీ బలపడడం కోసం మా వంతుకృషి చేస్తామని తెలిపారు.

ఈ ప్రయాణం.. గమ్యస్థానం చేరేనా ?

- అదుపు తప్పుతున్న ఆటోలు
- పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తున్న వైనం
- ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు

నవతెలంగాణ-పెద్దవూర

ఆటోల్లో ప్రయాణించడం ప్రయాణికుల పాలిట శాపంగా మారుతోంది. పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తుండడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. వివిధ గ్రామాలనుంచి పత్తి, మిరప, వరి కోతలు, బత్తాయిలు తెంచడానికి, నాట్లకోసం హైదరాబాద్, నాగార్జున సాగర్, కోదాడ, జెడ్చర్ల జాతీయ రహదారిపై 50, నుంచి 60 కిలోమీటర్లు దూరం ఆటోలలో కూలీలు వెళుతుంటారు. ఆటోలో 20 మందికి పైగా వున్నారని, నిదానంగా వెళ్లాలని ఆలోచన ఆటో డ్రైవర్లకు లేకపోవడంతో అదుపు తప్పి పడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. కానీ ఆటో ప్రయాణికులు తమ గమ్య స్థానాలు చేరుకునే వరకు ప్రాణాలకు గ్యారంటీ లేకుండా పోతోంది. వరుసగా అక్కడక్కడ జరుగుతున్న ఆటో ప్రమాదాల వల్ల ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఆటో డ్రైవర్ పక్కన కూర్చున్న వాళ్ళు కొద్ది



దూరం వెళ్లే సరికి పట్టుతప్పి కింద పడిపోయి మృతి చెందిన పలు ఘటనలు మండలంలో చోటు చేసుకున్నాయి. ఎక్కువ మందిని తీసుకెళుతున్న ఆటోలు మలుపుల వద్ద బోల్తాపడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి.

మద్యపానం.. అతివేగం.. అజాగ్రత్త

ఆటో ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగం, నిర్లక్షపు డ్రైవింగ్, అజాగ్రత్తేనని పలువురు అభిప్రాయ పడుతున్నారు. డ్రైవర్కు ఇరుపక్కల, లగేజీ వేసే చోట కూడా ప్రయాణికులను కూర్చొబెట్టి పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో తరలిస్తున్నారు. ఆటోలో పైన కూర్చొని వెళుతున్నారు. తగిన జాగ్రత్తలు పాటించకుండా అతివేగంతో వాహనాలు నడపడం వల్ల, మద్యం సేవించి నడపడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. డ్రైవర్లు పోటీపడి నడపం వల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

పరిమితికి మించి రవాణా..

పరిమితికి మించి ప్రయాణికులను తరలిం చడంవల్ల ఆటోలు అదుపు తప్పుతున్నాయి. ఆటో కెపాసిటీ ఐదునుంచి ఎనిమిది మంది మాత్రమే కాగా అంతకు మించి ప్రయాణికులను ఆటోల్లో ఎక్కి స్తున్నారు. కూలీలను తీసుకువెళ్లే ఆటోలలో ఆటోలోపల, పైన, ఆటో చుట్టూ నిలబడడం దాదాపు 20 నుంచి 25 మంది వరకు ప్రయాణికులను తరలిస్తుంటారు. దీంతో ఆటోలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. మహిళా కూలీలు నిల్చోని మరీ ప్రయాణించడం కనిపిస్తుంది. వరుస ప్రమాదాలు జరుగుతున్నా, ప్రమాదాల కారణాలు లు అధికారులకు తెలిసినా ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది.

డిసెంబర్ 2026 నాటికి ఎస్ఎల్‌బీసీ పూర్తి

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో చేపట్టిన ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు. ముఖ్యంగా జిల్లా ప్రజలకు ఆశ ఉన్న ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును గాలికి వదిలేసారు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్ఎల్బిసి టన్నెల్ పనులను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఇందుకుగాను అవసరమైన టిబిఎమ్ మిషన్ అమెరికా నుండి తెప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు కేటాయిస్తే టన్నెల్ పనులు పూర్తయ్యేవన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 4, 643 కోట్లతో పనులకు గాను మంత్రివర్గంలో ఆమోదించినట్లు గుర్తు చేశారు. రాబోయే మూడేళ్లలో డిండి లిఫ్ట్ స్కీం పనులను పూర్తి చేసేందుకు జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డితో కలిసి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో రూ. 15 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, డి. వెంకటేశ్వరరావు, మారుపాకుల సురేష్ గౌడ్, మేకల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులు ప్రారంభం..

పట్టణంలోని ముత్యాలమ్మ కాలనీలో ఫారెస్ట్ కార్యాలయం నుండి పర్వతాలు చెరువు వరకు నిర్మించే సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,వైస్ చైర్మన్ ఎండి రహత్ అలీ,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ ఎంపీపీ జాని యాదవ్,వార్డు కౌన్సిలర్లు భూదేవి సైదులు, శ్రీను, శిరంధాష్ కృష్ణయ్య, కొర్ర రాంసింగ్ నాయక్, చైర్మన్ కొంద్ర శ్రీశైలం యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పగడిమరి రఘురాములు, కౌన్సిలర్ జయ ప్రకాష్, ఉమామహేశ్వర్, బాబురామ్ నాయక్ పాల్గొన్నారు.

పత్తికి కనీస మద్దతు ధర రూ.7521 పొందాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పత్తి రైతులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.7521 కన్నా తక్కువగా అమ్ముకోవాల్సిన అవసరం లేదని కలెక్టర్ సి నారాయణ రెడ్డి కోరారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, చౌడంపల్లిలో ఉన్న వరలక్ష్మి కాటన్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి పత్తి కొనుగోళ్లపై ఆరా తీశారు. ఇప్పటివరకు కాటన్ మిల్ కు వచ్చిన పత్తి, ప్రస్తుతం మిల్లులో ఉన్న పత్తి, తేమశాతం తనిఖీ చేశారు. మిల్లుకు పత్తి తెచ్చిన రైతులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం భారత పత్తి సంస్థ ద్వారా ప్రకటించిన కనీస మద్దతు ధర 7521 వచ్చే విధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ, మార్కెటింగ్ ,సీసీఐ, అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రైతులు సుమారు అయిదారు నెలలు కష్టపడి పత్తి పంటను పండిస్తారని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను పొందేందుకు పత్తి రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. నల్గొండ జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 22 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ,రైతులు తేమ ఎక్కువగా లేకుండా పత్తిని ఆరబెట్టి తేమశాతం 12 కు మించకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. అలాగే పత్తి నాణ్యత తో ఉండాలని, రంగు మారకుండా, వర్షానికి తడవకుండా చూడాలని, పత్తిని రైతులు లూజుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు .12 శాతానికి



మించి తేమ ఉన్నట్లయితే మద్దతు ధర రాదని, అందువలన రైతులు పత్తిని పొలం నుంచి తెంపిన తర్వాత నేరుగా కాటన్ మిల్లులకు తీసుకురాకుండా ఆరబెట్టి తీసుకురావాలని చెప్పారు.ఈ విషయంపై మార్కెటింగ్ ,వ్యవసాయ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు . ప్రస్తుతం వర్షాలు ఉన్నందున పత్తిని ఆరపెట్టడం ఇబ్బంది అనిపించినప్పటికీ, ఈనెల 26 వరకే వర్షాలు ఉన్నాయని, ఆ తర్వాత లేవని అందువల్ల పత్తిని ఆరబెట్టి తీసుకురావాల్సిందిగా ఆయన సూచించారు .ఈ విషయంపై సంబంధిత శాఖల అధికారులు పత్తి రైతులకు మీడియా ద్వారా, ఇతర మాధ్యమాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని , పత్తి రైతులు మద్దతు ధర పొందేందుకు పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై ఒకటికి రెండుసార్లు తెలియజేయాలని చెప్పారు. ఏనుగులదోనికి చెందిన రైతు ధనుంజయ్ తాను 20 క్వింటాళ్ల పత్తిని తీసుకురావడం జరిగిందని, ప్రతిరోజు వర్షం కురుస్తున్నందున తేమ ఎక్కువగా ఉన్నందున పత్తిని ఆరబెట్టేందుకు అవకాశం లేనందున కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మార్కెటింగ్, వ్యవసాయ, సీసీఐ, రెవెన్యూ అధికారులందరూ రైతులకు మద్దతు ధర వచ్చేందుకే పని చేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ

అనంతరం కలెక్టర్ చౌడంపల్లిలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ ఉన్న ధాన్యం రాశులను పరిశీలించడమే కాకుండా, తేమశాతాన్ని తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ఎప్పుడొచ్చారని ?ఎన్ని క్వింటాళ్ళు తెచ్చారని అడిగి తెలుసుకున్నారు. ఈనెల 26 వరకు వర్షాలు ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని, వర్షాలు లేనప్పుడు వరి ధాన్యాన్ని ఆరబెట్టి వెంటనే అమ్మాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నార్కట్ పల్లి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి సరఫరా చేసిన గన్ని బ్యాగులు, తూకం కొలిచే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, లారీలు తదితర వివరాలన్నీ ఆరా తీశారు.వర్షానికి ధాన్యం తడవకుండా ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం కొనుగోలుకు వచ్చిన కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ సీపీఓ కృష్ణారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, వరలక్ష్మి కాటన్ మిల్లు యాజమానులు శ్రీధర్‌రెడ్డి, కల్పన,ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

పవర్‌లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పవర్‌లూమ్ కార్మికుల కూలిరెట్లు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధానకార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం పద్మానగర్ మార్కండేయ గుడి దగ్గర పవర్‌లూమ్ వర్కర్స్ మహిళా కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవర్‌లూమ్ కార్మికుల కూలిరేట్ల ఒప్పంద గడువు 2024 మార్చి 31తో గడువు ముగిసిందన్నారు. నేటికీ ఏడు నెలలు దాటినా యజమానులు కూలిరెట్ల పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చర్చల పేరుతో కాలయాపన చేస్తూ కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం యజమానులతో జరిగే జాయింట్ మీటింగ్‌లో యజమానులు ఆలోచించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రస్తుత రేట్లపై 20 శాతం పెంచాలని కోరారు.కార్మికులు జీవనోపాధి కోసం గ్రామీణ ప్రాంతాల నుండి నల్గొండ పట్టణానికి వలస వచ్చి అద్దెఇండ్లలో నివాసం ఉంటూ వచ్చిన కూలిగిట్టుబాటు గాక తీవ్ర ఆర్థికఇబ్బందులతో జీవనం గడుపుతున్నారని తెలిపారు.వీరికి ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి రూ.5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం, రూ.5 లక్షలు కేంద్ర ప్రభుత్వం మొత్తం 10 లక్షలు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో లాటరీ ద్వారా ఎంపికైన వారికి మౌలికసదుపాయాలు కల్పించి స్వాధీన పర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం పవర్‌లూమ్ మహిళా కార్మికుల పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మూడా చంద్రకళ ,ఉపాధ్యక్షులు సుంకి నిర్మల, కార్యదర్శి మిర్యాల శ్రీవాణి, కోశాధికారి లిపోట్లబత్తుల పావని, కార్యవర్గ సభ్యులుగా సావిత్రమ్మ ,పసునూరి లలిత, సంగేమ్ లక్ష్మమ్మ, యాకూబి, పున్న శ్రీలక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గంజినాగరాజు, కార్యదర్శి సూరపల్లిభద్రయ్య కోశాధికారి ఎలగం ఆంజనేయులు జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024 ను అందుకున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు

- అవార్డు గ్రహీతను అభినందించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు

స్థానిక గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్ డా. కోడి శ్రీనివాసులు పదేండ్లుగా సామాజిక సేవా రంగంలో ముందుంటూ, ఈ సంవత్సరం గాంధీజీ ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా అనేకమంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు గాను గుర్తించిన తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వారు మంగళవారం హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024ను ఎంపిక చేశారు.తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్, బీసీ కమిషన్ రాష్ట్ర అధ్యక్షులు గోపిశెట్టి నిరంజన్‌ల చేతుల మీదుగా అందించి ఘనంగా సత్కరించారు.అవార్డు తీసుకున్న డాక్టర్ కోడి శ్రీనివాసులు ను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన నివాసంలో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో గాంధీజీ ఫౌండేషన్ ద్వారా పేదలకు మరెన్నో సేవలను ముందుకు తీసుకురావాలన్నారు. దానికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కరోనా సమయంలో నిత్యావసర సరుకుల పంపిణీ, హోమియో మెడిసిన్ పంపిణీ, కూతుర్లు కుమారులు లేని నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, పుట్టినరోజు సమయాలలో అనాథలకు అన్నదానం-నిత్యావసర సరుకులు పంపిణీ, వరదలు సంభవించిన సమయంలో నిధుల సేకరణ వాటి పంపిణీ మొదలగు కార్యక్రమాల గురించి



తెలుసుకున్న తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిందని తెలిపారు.తనను అభినందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అరెస్టు

నవతెలంగాణ-నాంపల్లి



నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యను బుధవారం ఉదయం పోలీసులు అరెస్టుచేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా విలేకరులతో చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన అదానీ-అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై అధికారులు చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తున్న తనను పోలీసులు చిట్యాల శివారులో అక్రమంగా అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకురావడం ప్రభుత్వ పిరికిపంద చర్య అన్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల రామన్నపేట పరిసర ప్రాంతాల్లోనే తొమ్మిది గ్రామాల వ్యవసాయం, ప్రజల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అరెస్టును నిరసిస్తూ నాంపల్లి పోలీస్ స్టేషన్ ముందు నకిరేకల్ బిఆర్ఎస్ నాయకులు బైఠాయించారు. వారికి సంఘీభావంగా నాంపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు పోలీస్‌స్టేషన్ తరలి వచ్చారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ నక్క శేఖర్, పిఏసిఎస్ డైరెక్టర్ బెల్లి సత్తయ్య, యస్సీ సెల్ బుషిపాక నగేష్, కర్నె యాదయ్య, బైరపాక ఎల్లయ్య, బుషిపాక ఏడుకొండలు, దుబ్బ జనార్ధన్, గంజి సంజీవ, గౌరుకిరణ్, పానుగోటి గోపాల్‌రావు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలలోనే పత్తిని విక్రయించాలి

నవతెలంగాణ-కేతపల్లి

రైతులు పండించిన పత్తిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీపీఐ కొనుగోలుకేంద్రాలలోనే విక్రయించి లబ్దిపొందాలని మండల వ్యవసాయ అధికారి బి పురుషోత్తం అన్నారు.బుధవారం వానాకాలం-2024, సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం కొర్లపాడులో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏఓ పురుషోత్తం మాట్లాడుతూ కేతేపల్లి మండల పరిధిలోని అందరు రైతులు వానాకాలం 2024 లో పత్తి పండించిన రైతులంతా తమయొక్క పత్తిని బాగా ఆరబెట్టి నిర్ణీత తేమ శాతం 8-12శాతం, పొడుగు పింజ ఉన్న పత్తిని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, క్వింటాలుకు కనీస మద్దతు ధర అయిన రూ.7521 పొందాలన్నారు. ప్రస్తుతం ఈనెల 26 వ తేదీ వరకు వర్షాలు పడే సూచనలు ఉన్నందున రైతులు ఇప్పటికే కోసిన పత్తిని సాధ్యమైనంత వరకు అరబెట్టుకునే ఏర్పాట్లు చేసుకోని సీసీఐ సెంటర్లలోనే విక్రయించాలన్నారు.ఎలాంటి పరిస్థితిలో గ్రామంలలోకి వచ్చే మధ్యవర్తులకు విక్రయించి నష్టపోవద్దని చెప్పారు. రైతుల దగ్గర నుండి పత్తి కొనటానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సీసీఐ ద్వారా చేసిందన్నారు. రైతుసోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతుప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఓపెన్‌హౌజ్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

అక్టోబర్ 21 నుంచి 31 వరకు నిర్వహించే పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా జిల్లా యస్ పి ఆదేశాల మేరకు అమరవీరుల త్యాగాలను, స్మరిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారంఅడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ సిబ్బంది నిర్వహించే విధులు, విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, బాంబ్ డిటెక్టర్ పరికరాలు, పోలీస్ డాగ్స్ వాటి పనీతీరును, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ కెమెరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, మిషన్ పరివర్తన్ లో భాగంగా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల సేవించడం వల్ల కలిగే ఆరోగ్య



సమస్యలు భవిష్యత్తులో జరిగే పరిణామాల పై,అలాగే డయల్ 100 ల ఉపయోగం సిసిటీవీల ప్రాముఖ్యత పైన పోలీస్ కళా జాత బృందం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డియస్పి రమేష్,ఎ.ఆర్ డి.యస్.పి శ్రీనివాస్, ఆర్. ఐ లు, సంతోష్, శ్రీను, ఆర్‌యస్ఐలు కళ్యాణ్ రాజ్, రాజీవ్, సాయిరాం, నాగరాజు, శ్రావణి, మమత, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పత్తి కొనుగోలుదారులపై ఆకస్మిక దాడులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



పత్తి రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకునల్గొండ అసిస్టెంట్ కంట్రోలర్ కె.సిద్దార్థకుమార్ ఆదేశాల అనుసారం నల్గొండ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి పి.రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నాంపల్లి, చండూరు మునుగోడు ప్రాంతాల్లో ప్రైవేట్ పత్తి కొనుగోలు దారులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఒకచోట పరిశీలన చేయని కాంటబాట్లను వాడడంతో ఆ వ్యాపారస్తునీ పై కేసు నమోదు చేశారు.. మరో మిగతా ముగ్గురు వ్యాపారస్తులు పరిశీలన సర్టిఫికెట్ కలిగియుండని కారణంగా వారి మీద కూడా కేసు నమోదు చేశారు. ధృవీకరించని బరువులు తూకం వేసే యంత్రాన్ని ఉపయోగించినందుకు, ధృవీకరణ ధృవీకరణ పత్రాన్ని కలిగి ఉండనందుకు నాలుగు కేసులు నమోదు చేయబడ్డాయి. ఈ సందర్భంగా రైతులు తమ వద్ద ఉన్న పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి కొనుగోలు కేంద్రాలలో అమ్మినట్లయితే కనీస మద్దతు ధరకు వారు ప్రత్తిని అమ్ముకునే అవకాశం ఉంది అంతే కాకుండా పత్తిని అమ్మేటప్పుడు వ్యాపారస్తులు సరియైన వేయింగ్ మిషన్లను వాడుతున్నారా లేదా అనే విషయాన్ని వాటిపై ప్రామాణిక బాట్లను పెట్టి పరిశీలించి అమ్ముకోవాల్సిందిగా సూచించారు. వ్యాపారస్తులు తూకంలో ఎటువంటి తేడాలు చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన జరిమానాలు విధించబడతాయని పేర్కొన్నారు.

గుండెపోటుతో వృద్ధుడు మృతి


నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఊరికి వెళ్లేందుకు ఓ వృద్ధుడు ఆటో ఎక్కి ప్రయాణిస్తున్న సమయంలో గుండె నొప్పితో ఆటోలోనే కుప్పకూలిపోయి మృతి చెందిన ఘటన బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జూనూతుల గ్రామపంచాయతీ, గాసిరాం తండాకు చెందిన మెగావత్ జాను 70 సంవత్సరాలు బుధవారం మధ్యాహ్నం తండా నుంచి కొండమల్లేపల్లి కి వచ్చి నాగార్జునసాగర్ వైపునకు వెళ్లేందుకు కోసం స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ఆటో ఎక్కాడు ఆటోలో కొద్ది దూరం ప్రయాణం చేస్తున్న సమయంలో ఒక్కసారిగా జాను ఆటోలోనే కుప్పకూలిపోయి మృతి చెందాడు మృతుని వివరాలు తెలవడంతో ఆటో డ్రైవర్ వృద్ధుడి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వృద్ధుడి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వృద్ధుడి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువెళ్లారు.

పత్తి రైతులు మద్దతు ధర పొందండి: ఆర్డీవో

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలోని పత్తి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని శ్రీరాములు తెలిపారు. బుధవారం ఆర్డిఓ కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ



ప్రభుత్వం పత్తికి మద్దతు ధర రూ.7521 ప్రకటించినందున రైతుల పండించిన పత్తిని కేంద్రంలో విక్రయించాలన్నారు. కొండమల్లేపల్లిలో2, పీఏ పల్లి మండలంలో 2, దిండి మండలంలో 1, చింతపల్లి మండలంలో 4 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన పత్తిలో తేమ శాతం 8 నుండి 12 శాతంలోపు పత్తి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఆయా మండలాల కు చెందిన మండల వ్యవసాయ అధికారి నుండి తేమ శాతం నిర్ధారించుకొని పత్తి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు. మధ్య దళారులను ప్రైవేటు వ్యాపారస్తులను ఆశ్రయించ వద్దన్నారు. ఈ సమావేశంలో దేవరకొండ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఎం కిరణ్ కుమార్, వెంకటేశ్వర నగర్ కార్యదర్శి ఎస్ .వేణు కుమార్, మల్లేపల్లి ఇంచార్జ్ ఎం. శ్రీనివాసరావు, మాల్ ఇన్చార్జి కె. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో ఓపెన్‌హౌస్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయప్రతినిధి

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం జెడ్పీహెచ్ఎస్ నార్కట్‌పల్లి స్కూల్ విద్యార్థులతో పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో జరిగే విధులు, పరికరాల పట్ల ఎస్సై క్రాంతికుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై కేసు నమోదు

నవతెలంగాణ-చిట్యాల

నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి బుధవారం రామన్నపేట గ్రామంలో అంబుజా సిమెంట్ కంపెనీ పబ్లిక్ హియర్‌రింగ్‌ను ఆపాలని డిమాండ్ చేయడానికి రామన్నపేట వెళుతున్న క్రమంలో వారిని అరెస్టు చేశారు.చిట్యాల పీఎస్‌లో బుధవారం చిట్యాల ఎస్సై ఎస్.ధర్మ కేసు నమోదు చేశారు.

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా కొదమగుండ్ల నగేశ్



నవతెలంగాణ-నేరేడుచర్ల

సీపీఐ(ఎం) నేరేడుచర్ల పట్టణ కార్యదర్శిగా కొదమగుండ్ల నగేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. మంగళవారం దిర్శించర్ల గ్రామంలో జరిగిన ఆ పార్టీ పట్టణ మహాసభలో ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే రోజుల్లోనే విద్యార్థి సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహించి ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో డివిజన్, జిల్లా నాయకునిగా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం తర్వాత కాలం సీపీఐ(ఎం) నేరేడుచర్ల శాఖ కార్యదర్శిగా పనిచేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత 2016లో నిర్వహించిన సీపీఐ(ఎం) మహాజన పాదయాత్రలో సభ్యునిగా ఆరు నెలల కాలంలో 4,200 కిలోమీటర్లు రాష్ట్రం మొత్తం తిరిగి, రాష్ట్రంలో ప్రజల స్థితిగతులు వారి సమస్యలు తెలుసుకోని తర్వాతి కాలంలో ప్రజా పోరాటాలు నిర్వహించామన్నారు. సీపీఐ(ఎం) పట్టణ మహాసభలో కార్యదర్శిగా ఎన్నుకున్న ప్రతినిధులకు, కమిటీ సభ్యులకు, ప్రజలను కలుపుకొని రానున్న కాలంలో నేరేడుచర్ల పట్టణంలో పేదల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



మంగల్ తండా ఎఫ్‌పిఓ, నాబార్డ్ వారి సహకారంతో మండలంలోని కందగట్ల గ్రామంలో స్వీట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవరావు పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి దివ్య, ఆర్ఐ ప్రదీప్ రావు, నాబార్డ్ డిడిఎం సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఎఫ్ పిఓ ఈఓ వెంకన్న, ఎఫ్ పీ ఓ చైర్మన్ శంకర్ నాయక్, డైరెక్టర్లు ముస్కు మోహన్ రెడ్డి, గోగుల సత్తిరెడ్డి, జలంధర్ రెడ్డి, వీర సోములు, బొల్లం కృష్ణయ్య, హేమ, బాలాజీ, మంగ్యా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆటోలకు అడ్డాగా.. ఆర్టీసీ బస్టాండ్

- ప్రయాణికుల ఇబ్బందులు
- బస్టాండ్ వద్ద ట్రాఫిక్ గందరగోళం
- ప్రయాణానికి అడ్డంగా మారిన ఆటోలు
- చోద్యం చూస్తున్న ఆర్టీసీ అధికారులు



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని కొత్త బస్‌స్టాండ్ కాస్త ఆటో స్టాండ్‌గా మారిందని చెప్పొచ్చు. ఇటీవల కాలంలో మరి ఎక్కువగా ఆటోల సంచారం ఆటో స్టాండ్‌ల దగ్గర కంటే బస్టాండ్‌లోనే ఎక్కువగా ఉంటోంది. ఆర్టీసీ బస్టాండ్‌లు బస్సులు రాకపోకలు సాగించడానికి, ప్రయాణికులు సౌకర్యంగా ప్రయాణించేందుకు రూపొందించబడ్డాయి. కానీ ఆ సౌకర్యం క్రమంగా ఆటోల ఆధిపత్యానికి గురవుతూ, బస్సుల కోసం కూర్చున్న ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రధానంగా హైదరాబాద్, విజయవాడ, ఖమ్మం, వరంగల్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు పట్టణంలోని కొత్త బస్టాండ్, హైటెక్ బస్టాండ్‌లకు వెళ్లడం జరుగుతుంది. కాగా ఆర్టీసీ బస్టాండ్‌లు అందుబాటులో ఉన్న ప్రధాన రవాణా సౌకర్యంగా ఉన్నప్పటికీ, వాటి ఎదుట ఆటోలతో పాటు ప్రయివేట్ వాహనాలు ఉంటుండడంతో అవి ఆటో స్టాండ్లుగా మారిపోతున్నాయి. ఈ సమస్యపై ప్రజల నుంచి తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి, ముఖ్యంగా ప్రయాణికుల భద్రత, క్రమశిక్షణ, రవాణా సౌలభ్యం క్షీణిస్తున్నాయి. బస్టాండ్‌లు గతంలో బస్సులకే సంబంధించిన సేవలను అందించేవి. కానీ నేడు ఈ ప్రాంతాలు ఆటోల దాడికి గురయ్యాయి. బస్సులు నిల్వ చేయడానికి, ప్రయాణికులు క్రమంగా బస్సుల్లో ఎక్కడానికి వీలుగా ఏర్పాటు చేసిన ప్రదేశాలు ఆటోల నిల్వగా మారాయి. ముఖ్యంగా అర్జెంట్‌గా ఉన్న సమయంలో ఆటోలు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. ప్రస్తుతం స్థానికంగా ఉండే ఆటోలు డైరెక్ట్‌గా బస్టాండ్ ఆవరణంలోకే వచ్చి ప్రయాణికులను పిలిచి మరి ఎక్కించుకొని వెళ్లేటువంటి పరిస్థితి నెలకొంది.

ట్రాఫిక్ సమస్యలు...

ప్రధానంగా ఈ ఆటోల అడ్డాల వలన ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారింది. కొత్త బస్టాండ్ ఎంట్రెన్స్‌లో ఆటోలు పెద్ద సంఖ్యలో స్థలం ఆక్రమించడంతో బస్సుల రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇదీగాక ప్రతి నిత్యం బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై వందలాది వాహనాలు వేళ్లుతుంటాయి. ఈ క్రమంలో బస్టాండ్ ఎదుట అడ్డదిడ్డంగా ఆటోలు నిలుపుతుండడంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. దీని వల్ల బస్సులు సరిగ్గా నిలుపుకోలేక రవాణా గందరగోళానికి దారితీస్తుంది. అదేవిధంగా వాహనాదారులు కూడా ఇక్కట్లు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్యలు తీవ్రమై పట్టణ అభివృద్ధి, రవాణా క్రమశిక్షణపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. ఇక్కడే బస్టాండ్ కు కూత వేటు దూరంలో ఉన్న ఫ్లైవోర్ దగ్గర నిత్యం పోలీసులు విధులు నిర్వర్తిస్తుంటారు. బస్టాండ్ ఎదుట ఆటోల స్వైరవిహారాన్ని మాత్రం నియంత్రించడంలో వైఫల్యం చెందుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

చోద్యం చూస్తున్న అధికారులు...

దీని నివారణ నిమిత్తం ఆర్టీసీ అధికారులు సైతం ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం, కనీసం ఇచ్చట ఆటోలు నిలుపరాదు అనే సూచనలు ఇచ్చేటువంటి లేదా జరిమానాలకు సంబంధించినటువంటి బోర్డులు కూడా ఏవి ఏర్పాటు చేయకపోవడం గమన్హారం. అధికారులు సైతం అక్కడ నివారించే ప్రయత్నం చేయలేకపోవడం కారణంగా బస్టాండ్ కాస్త ఆటో స్టాండ్ ను తలపిస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. రవాణా అధికారులు ,ట్రాఫిక్ పోలీసులు ఆటోలను నిర్దిష్ట ప్రాంతాల్లో నిలిపేందుకు కఠినమైన నిబంధనలు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

సదర్ సమ్మేళన ఆహ్వాన పోస్టర్ విడుదల



నవతెలంగాణ-కోదాడటౌన్

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఉన్న లింగమంతుల స్వామి దేవాలయంలో సదర్ సమ్మేళన ఆహ్వాన పోస్టర్‌ను బుధవారం యాదవ్ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు శ్రీకాంత్‌యాదవ్ పాల్గొని మాట్లాడుతూ... కోదాడ పట్టణంలో ఉన్న బోయ్స్ హై స్కూల్ నందు, నవంబర్ 3న సదర్ సమ్మేళన కార్యక్రమం భారీ ఎత్తున జరగబోతున్నదని, ఈ కార్యక్రమానికి కోదాడ, హుజూర్‌నగర్. జగ్గయ్యపేట ప్రాంతాలలో ఉంటున్న ప్రజలందరూ హాజరు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ సదర్ కార్యక్రమానికి యాదవులంతా ముందుకు వచ్చి అన్ని వర్గాల వారిని కలుపుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, కట్టబోయిన శ్రీనివాస్, ఈదుల కృష్ణయ్య, పిన్నెబోయిన శ్రీనివాస్, యారా శ్రీనివాస్, మాదాల ఉపేందర్, చిమ్మట శ్రీనివాస్, గంధం వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ గంట పెంటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మృతుని కుటుంబానికి గ్రామస్తులు రూ.16 వేలు సాయం అందజేశారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో పాండవుల లింగయ్య గంట నాగయ్య,రాచకొండ అయోధ్య, గంట రామకృష్ణ అశోక్ పిల్లలమర్రి, మేడి హరికృష్ణ,గంట వీరయ్య ,సోమలింగయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మఠంపల్లి

మండల పరిధిలోని చెన్నాయిపాలెంలో అకాల మరణం చెందిన బానోతు పోమ్య కుటుంబానికి బుధవారం మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖ్యమంత్రి నాయక్ రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ సర్పంచులు బానోతు నాగు నాయక్, భూక్య నాగు నాయక్, పున్నా నాయక్, బానోతు తులసి రామ్ నాయక్, భూక్య రవీందర్, భూక్య గోవర్ధన్, బానోతు లక్య, లచ్చిరాం,బానోతు బాలు నాయక్ పాల్గొన్నారు.ఈసందర్భంగా పొమ్యాకు ఘన నివాళి అర్పించారు.

గవర్నర్‌ను కలిసిన మంత్రి ఉత్తమ్ దంపతులు

నవతెలంగాణ-సూర్యాపేట



మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీ అయ్యారు. బుధవారం తన సతీమణి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి రాజ్ భవన్‌కు వెళ్లిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లాలో గవర్నర్ పర్యటనపై చర్చించారు. కాగా ఉదయం 10:30 గంటలకు గవర్నర్ సూర్యాపేట కలెక్టరేట్‌కు చేరుకోనున్నారు. 11:30 గంటల వరకు జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం ఉండనున్నది. అనంతరం శాఖల వారీగా లక్ష్యాలను గవర్నర్‌కు అధికారులు వివరించనున్నారు. అనంతరం జిల్లాలోని కవులు, కళాకారులతో పరిచయ కార్యక్రమం ఉంటుంది. ఈ మేరకు గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు.

ఐక్యంగా లారీ అసోసియేషన్ అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-కోదాడటౌన్



ది కోదాడ లారీ అసోసియేషన్ సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని ఆ సంఘ అధ్యక్షులు తూనం కృష్ణ పేర్కొన్నారు. బుధవారం కోదాడలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం సంఘానికి ప్రధాన సలహాదారులుగా ఆవుల రామారావు, కనగాల నాగేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. వీరితోపాటు 17 మంది కార్యవర్గ సభ్యులను నియమించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యలమందల నరసయ్య, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, సహాయ కార్యదర్శి కోటేశ్వరరావు, కోశాధికారి షేక్ బాబా, మాజీ అధ్యక్షులు గుండపునేని నాగేశ్వరరావు, విలాస కవి నరసరాజు,పెద్ది అంజయ్య, గౌస్, లింగయ్య, జగన్ పాల్గొన్నారు.

'జెమిలీ'తో ప్రజాస్వామ్యానికి విఘాతం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల



జెమిలీ ఎన్నికలు అమలు జరిపితే రాజ్యాంగం యొక్క పునాదులైన ప్రజాస్వామ్యం, సమాఖ్య విధానాలు దెబ్బతింటాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముకుందాపురం గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం యొక్క మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని, కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితిని కుదించబడేందుకు దారితీస్తుందని, రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోవడం జరుగుతుందన్నారు. ఒక రాష్ట్రంలో ప్రభుత్వం పడిపోయి శాసనసభ రద్దు చేయాల్సివస్తే, మిగిలిన కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నిక నిర్వహించబడుతుందని, రాజ్యాంగంలో ప్రజలు ఐదేళ్ల కాలానికి తమ ప్రతినిధుల్ని ఎన్నుకునే హక్కు పోందు పరచబడిందని, జమిలి ఎన్నికల ప్రతిపాదనలపై కొవింద్ సిఫారసుల వలన ఈ హక్కు ఉల్లంఘన గురవుతుందన్నారు.పంచాయతీలు మునిసిపాలిటీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనతో సమైక్య విధానంపై దాడి మరింత స్పష్టం అవుతుందన్నారు.అందువలన పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కడం ద్వారా జమిలి ఎన్నికలు తేవాలన్న కృత్రిమ ప్రయత్నాన్ని భారత కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీగా వ్యతిరేకిస్తుందన్నారు. ప్రజాస్వామ్యం బహుళత్వం సమాఖ్య విధానాన్ని కోరుకునే ప్రతి పార్టీ దీన్ని బహిరంగ గానే వ్యతిరేకిస్తూ ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు. మామిడి నాగ సైదులు బొప్పన రానమ్మ అధ్యక్షులుగా జరిగిన ఈ మహాసభలో గంగా రాధమ్మ పతాక ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖరావు, నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, దుగ్గి బ్రహ్మం, సిరికొండ శీను, మర్రి నాగేశ్వరరావు, పర్సనబోయిన సైదులు, అల్వాల శ్రీధర్, మామిడి జానకిరాములు, బుడిగె ధనుంజయ, కట్ట మధు, చలసాని అప్పారావు, దేవయ్య పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సీఎం ధ్యేయం



- తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెలు

నవతెలంగాణ-నూతనకల్

రైతుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలని ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తెచ్చి కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు. సహకరించాలని కోరారు. కొనుగోలు నిర్వాహకులు గోనెసంచుల, లారీల సప్లైలో ఎలాంటి అవకతవకలు ఏర్పడ్డ తే ఉన్నతాధికారులకు తెలియపరచి కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. రైతు పండించిన ప్రతి గింజ అమూల్యమైనదని గింజకు ఒక్క చమట చుక్క కార్చి రైతు పంటను పండిస్తున్నాడని తూకంలో కానీ ఇతర విషయాలలో తరుగుదల పేరుతో రైతులకు నష్టం కలిగిస్తే సహించేదే లేదని హెచ్చరించారు అనునిత్యం ఐకెపి ఎపిఎం తహసిల్దార్ ఎంపీడీవోలు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ కొనుగోలను నిర్వహించాలని ఆదేశించారు. దొడ్డు రకం వడ్లకు రూ.2310 సన్నరకం వడ్లకు రూ.2,320తో పాటు రూ.500 బోనస్ విక్రయించిన 48 గంటలలో రైతుల ఖాతాలో పడతాయని అన్నారు. గత ప్రభుత్వం 25 వేల కోట్ల బడ్జెట్ను కేటాయించి మూసిని తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు.తాను కేతిరెడ్డి వాడు ప్రాజెక్టు కాలువను స్వయంగా చూశానని దాని ద్వారా మద్దిరాల మండలం ముకుందాపురం వరకు నీరు చేరుతుందని అన్నారు తాను రైతు కుటుంబం నుండి వచ్చిన వారిని రైతుకు ప్రతి ఎకరాకు నీరందించి బీడు భూమిని సస్యశ్యామలంగా మారుస్తానని అన్నారు అనంతరం ఇటీవల కురిసిన అకాల వర్షానికి పశువులు వాగులో కొట్టుకపోయి నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారంగా చెక్కులను అందజేశారు .తాను ఒక రైతుగా రైతు నష్టాన్ని బాధలు తనకు స్వయంగా అనుభవించానని అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఏపిఎం రమణాకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి మండల నాయకులు తీగల గిరిధర్ రెడ్డి చురకంటి చంద్రారెడ్డి కట్ట మల్లారెడ్డి పాల్వాయి నాగరాజు పసూల అశోక్ యాదవ్ పగిళ్ల అశోక్ రెడ్డి బొడ్డుపల్లి అంజయ్య భూ రెడ్డి సంజీవరెడ్డి , నాయక్ గుగులోతు కృష్ణ బంటు భద్రి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా గ్రంధాలయ చైర్మెన్ వంగవీటి రామారావు

నవతెలంగాణ-కోదాడరూరల్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని కోమరబండ సెంటర్ నందు ఏర్పాటు చేసన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు , పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వంగవీటి రామారావు నీ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వాజిద్ అలీ, ఏవో రజని, వైస్ చైర్మన్ బుడిగం నరేష్ , నాయకులు మామిడి రామారావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్, సొసైటీ డైరెక్టర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పట్టుబడిన కాపర్‌వైర్ దొంగల ముఠా

నవతెలంగాణ-మునగాల

ఎట్టకేలకు కాపర్ వైరును దొంగిలించే ముఠాను మునగాల పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఇటీవలి కాలంలో కాపర్ వైర్ దొంగతనాలతో పాటు వివిధ రకాల చోరీలు అధికం కావడంతో నేరస్తులను పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు మరింత ముమ్మరం చేశారు. అనుమానం వున్న ప్రతి ఒక్కరినీ అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. నేరస్తులను పట్టుకునేందుకు 65వ జాతీయ రహదారిపై తనిఖీలను కూడా వేగవంతం చేశారు. ఈ నెల 22న మొద్దుల చెరువు సమీపంలో 65వ జాతీయ రహదారిపై ఎస్ఐ, స్టేషన్ సిబ్బంది వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలోనే రెండు బైక్‌లపై వెళ్ళుతున్న ఐదుగురు వ్యక్తులను అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. వారు పొంతన లేని సమాధానాలు చెప్పటంతో స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. పట్టుబడ్డ వ్యక్తులది నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ముప్పారం గ్రామ వాసులని పోలీసులు గుర్తించారు. వీరు విద్యుత్ ట్రాన్సు ఫార్మర్‌లల్లో వున్న కాపర్ వైర్‌ను దొంగిలిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి నెలలో మండలంలోని బరాకత్ గూడెం ఆర్ 9 ఎత్తి పోతల పథకంతో పాటు కలకోవ ఎత్తిపోతల పథకం ట్రాన్సుపార్మర్ల కాపర్ వైర్‌ను కాజేసింది తామేనని ఒప్పుకున్నారు. వీరు నడిగూడెం, పెన్‌పహాడ్, మిర్యాలగూడ, వేములపల్లి, త్రిపురారం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలాల్లో ట్రాన్స్ఫార్మర్ లనే లక్ష్యంగా చేసుకొని కాపర్‌వైర్‌ను చోరి చేస్తున్నట్లు అంగీకరించారు. వెంటనే పోలీసులు వీరి స్వగ్రామం వెళ్ళి వారి ఇళ్ళలో నిల్వ వుంచిన 2క్వింటా లో 20కిలోల కాపర్ వైరు ను పో లీకులు స్వాదీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 3లక్షల 60 వేల విలువ వుంటుందని పోలీసులు తెలుపుతున్నారు.

ఏపూర్ ఎర్ర సూర్యుడు మద్దికాయల ఓంకార్



- ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ఏపూర్ ఎర్ర సూర్యుడు ఎంసీపీఐయూ వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ అని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి అన్నారు. ఓంకార్ 16 వర్ధంతి సందర్భంగా ఆయన స్వస్థలం ఏపూర్ గ్రామాన్ని రాష్ట్ర కమిటి ఆద్వర్యంలో సందర్శించి ఓంకార్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. 1924 సంవత్సరంలో ఏపూర్ గ్రామంలో జన్మించిన ఓంకార్ చిన్న వయసులోనూ దొరలు ,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని ఆంధ్ర మహాసభ పిలుపులో భాగంగా భూమి, భుక్తి, విముక్తి, వెట్టి చాకిరికి వ్యతిరేఖంగా ఆనేక పోరాటాలు నిర్వహించారు. ఈ ప్రాంతంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి, మద్ది కాయల ఓంకార్, మల్లు స్వరాజ్యం, రైతాంగ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్ర పోషించారని వేల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని అన్నారు. శత్రువుల దాడిలో అనేకసార్లు హత్య ప్రయత్నాలు జరిగిన తప్పించుకొని మృత్యుంజయుడిగా చివరి వరకు జీవించాడని 2008 అక్టోబర్ 16 న తుది శ్వాస విడిచారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ కేంద్ర కమిటీ సభ్యులు వస్కుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న, సూర్యాపేట జిల్లా కార్యదర్శి ఎస్కే. నజీర్, సహాయ కార్యదర్శి సోమన్న, ఎంసీపీఐయూ రాష్ట్ర కమిటి సభ్యులు పోతుగంటి కాశి నాయకులు కిరణ్, హరీష్ సోమయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలలో మద్దతు ధర

- ఇన్‌చార్జి తహసీల్దార్ లాలునాయక్

నవతెలంగాణ-పెన్‌పహాడ్



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలని తహసీల్దార్ ధరావత్ లాలునాయక్ అన్నారు. మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నీడ, మంచినీటి, వసతులు కల్పించి కాంటాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి రైతు సోదరులు ధాన్యం అమ్మకాలలో మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ, తాలు, చెత్త లేని ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, ఏపిఎం అజయ్ నాయక్, ఏపిఎం సంజీవ, పంచాయితీ కార్యదర్శి అఖిల్, ఇంచార్జి సిసి ఆశ, ట్యాబ్ ఆపరేటర్ స్వరూప, సంఘ బంధం అధ్యక్షురాలు రాయి శైలజ, కార్యదర్శి గునగంటి చంద్రకళ, కమిటీ సభ్యులు కంచర్ల లలిత, గీతరాణి, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

28న కలెక్టరేట్ ఎదుట ధర్నా



- జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగారపు పాండు పిలుపు

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

దేశవ్యాప్తంగా పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా ఈనెల 28న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగారపు పాండు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర లోని బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయం చూపాలని, ప్రభుత్వ ఆహార సంస్థలో మూలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర నిత్యవసరాలను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) గ్రామస్థాయి నుండి, ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల సందర్భంగా లోపాలను సవరించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పార్టీ విస్తరణ పై దృష్టిపెడుతున్నామన్నారు. ఈ మహాసభల విజయవంతం కై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, జక్కుల వెంకటేశ్వర్లు, నర్సింగ్ లింగమ్మ ,ఇందిరాల లక్ష్మీ, పిన్నపు రెడ్డి వెంకట్ రెడ్డి, చందాల భిక్షం, సిద్దిల వెంకటి, ఉప్పతల గోవిందు, బానోత్ వెంకటేష్ నాయక్, అర్జున్ రావు ,పంగా వెంకటి ,వెంకన్న, శంకర్, తురక వీరయ్య, పంగకృష్ణ, కొప్పెర లాలయ్య, ముషం శంబయ్య, నకిరెకంటి అంజయ్య ,అశోక్, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడి యత్నం- కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మహిళపై ఓ వ్యక్తి లైంగికదాడికి యత్నించాడంటూ.. మహిళ చేసిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు అయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఇస్తాలపురం గ్రామానికి చెందిన మహిళ తన భర్త లారీ డ్రైవర్‌గా డ్యూటీకి వెళ్లడంతో ఇద్దరు చిన్న పిల్లలతో ఇంట్లో పడుకుంది. ఈనెల 21న అర్ధరాత్రి అదే గ్రామానికి చెందిన ఇరుగు హరీష్ అనే వ్యక్తి తలుపుతట్టడంతో ఆ మహిళ తలుపు తీసింది. దీంతో అతను ఇంట్లోకి చొరబడటంతో మహిళ కేకలు వేసింది. చుట్టుపక్కల వారు చేరడంతో అతను తప్పించుకున్నాడు. కాగా ఈ విషయం మహిళ తన భర్తకు సమాచారం చెప్పడంతో 22న గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టారు. ఈ క్రమంలోనే హరీష్ ఆ మహిళ భర్తపై దాడి చేశాడు. దీంతో బుధవారం మహిళ స్థానిక పోలీస్‌స్టేషన్లో హరీష్‌పై లైంగికదాడియత్నం కేసు పెట్టగా.. నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రత్నావత్ శంకర్‌నాయక్ తెలిపారు.

కోదాడ సబ్ కోర్టు జడ్జిగా సురేష్

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడ సబ్ కోర్ట్ జడ్జిగా కే సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట కోర్టు నందు జూనియర్ సివిల్ జడ్జిగా చేస్తూ పదోన్నతిపై సబ్ జడ్జిగా కోదాడ కోర్టుకు వచ్చిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారికి స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు రెగ్యులర్ జడ్జిగా రావడం పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు సంతోషకరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిలువేరు వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులువై సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, తమ్మినేని హనుమంతరావు, శరత్ బాబు, ఈదుల కృష్ణయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీధర్, వెంకటేశ్వర్లు, నవీన్, హేమలత ఉయ్యాల నరసయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఫర్నీచర్ అందజేత

నవతెలంగాణ-వలిగొండ



మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలకు రూ.25000 విలువ గల ఫర్నిచర్ ఆఫీసు కుర్చీలు టేబుళ్లను స్థానిక నాయకులు కొండూరు భాస్కర్ బుధవారం పాఠశాలలో అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలకు ఫర్నిచర్ కావాలని కోరగానే సహృదయంతో ఫర్నీచర్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరమ్మ,సుజాత, నాయకులు కాసులవెంకన్న, కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శిగా దుబ్బాక జగన్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



పట్టణంలో మంగళవారం సీపీఐ(ఎం) పట్టణ రెండో మహాసభ రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ రెండో మహాసభలో పట్టణ కార్యదర్శిగా దుబ్బాక జగన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పనిచేస్తానన్నారు.కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. మున్సిపల్‌కేంద్రంలో సమస్యలపై నిరంతరం పరిష్కారం కోసం అధికారులకు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారస్తులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేటలో ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిరసిస్తూ బుధవారం వర్తక, వాణిజ్య, వ్యాపార సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా దుకాణాలను తమ వ్యాపార సంస్థలను బంద్ చేశారు. అనంతరం సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంతంలో నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి తరలి వెళ్లి సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయవద్దని, ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని తమ అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశారు. వ్యాపారస్తులు బంద్ పాటించడంతో సుభాష్ రోడ్, వీధులని జన సంచారం లేక బోసిపోయి కనిపించాయి. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో వారం రోజుల కింద పసునాది ఈరమ్మ మరణించింది.ఆమె కుటుం బానికి కుటుంబానికి జిలుగు వీరమణి జ్ఞాపకార్థంగా చీమల కొండూరు మాజీ సర్పంచ్ జిలుగు సతీష్,పవన్ రూ.5000 ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం

నవతెలంగాణ-రాజపేట

రాజపేటలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ చందా రమేష్ అధ్యక్షతన ఉపాధ్యాయ సంఘాల బాధ్యులతో సమన్వయ సమావేశం బుధవారం నిర్వహించారు.ఎంఈఓ చందా రమేష్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపునకు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తగిన సూచనలు కోరుతూ చర్చ నిర్వహించారు.ఈ సమావేశంలో హెచ్‌ఎంలు మనోజ్‌కుమార్, శశి కుమార్, పీఆర్‌టీయూ సుబ్బరాజు, బాలరాజు, తపస్ నుండి సత్యానంద్, యూటీఎఫ్ నుండి లెనిన్, అఖిల్, ఎస్సీ, ఎస్టీ సంఘం నుండి కనకయ్య, టీపీటీఫ్ నుండి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏటీసీలో విద్యార్థులు చేరాలని కోరుతూ ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఐటీఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏటిసిలో విద్యార్థులు చేరాలని కోరుతూ గురువారం పట్టణంలో కళాశాల ప్రిన్సిపాల్ గజ్జ హరికృష్ణ ఆధ్వర్యంలో వాడవాడలా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అడ్వాన్స్ టెక్నాలజీ ఏటీసీ ప్రాధాన్యతను వివరించారు.ఆలేరులో అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్‌ని కలిసి, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో విద్యార్థులు చేరేలా కృషి చేయాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఐటిఐ కళాశాల సీనియర్ అసిస్టెంట్ ఏ శ్రీనివాసులు, శిక్షణ సిబ్బంది ఆరుట్ల సుకృత్‌రెడ్డి,పుప్పాల రాజ్‌కుమార్, చిన్నపాక వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.



చేనేతజన సమైక్య నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

చేనేత జన సమైక్య కార్యవర్గ సమావేశమై చేనేత సమస్యలపై చర్చించి భవిష్యత్‌కార్యచరణ కోసం బుధవారం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు చింతకింది రమేష్,యాదాద్రి జిల్లా చేనేత జన సమాఖ్య వేశాల మురళి గౌరవ అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కర్నాటి పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా రాపోలు సత్యనారాయణ ఉపాధ్యక్షులు మిరియాల నాగార్జున,ప్రధాన కార్యదర్శిగా అటిపాముల మహేందర్ సహాయ కార్యదర్శిగా ఈపూరి విష్ణు కోశాధికారిగా బింగి భాస్కర్,కార్యవర్గ సభ్యులుగా ఏలేశ్రీనివాస్ గజ్జలరామకృష్ణ,గంజిచంద్రయ్య,కూరపాటిఅంజయ్య, ఇమ్మటి ఈశ్వర్,కర్నాటి జనార్ధన్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు.

ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో బుధవారం ధాన్యం కొనుగోలు సెంటర్లను తహసీల్దార్ శివకోటి హరికృష్ణ, అగ్రికల్చర్ ఏడీవెంకటేశ్వర్‌రావు పారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హరికృష్ణ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలుకేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు. అనంతరం అల్లాపురం చిన్నకొండూరు, ఎనగండితండా గ్రామాలలో ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకులఇంద్రసేనారెడ్డి,మండల వ్యవసాయ అధికారి ముత్యాలనాగరాజు, ఏపీఎం ఇస్లావత్ హరినాయక్, మాజీ ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాసరెడ్డి,సీసీలు వి.సత్యం,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో బీరప్ప గుడి వద్ద, సత్యం గురుస్వామి సన్నిధానం నిర్మాణం కొరకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రూ.20 వేల విలువ గల రేకులు, పైపులు తన వంతు సహాయంగా అందజేశారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సత్యం గురుస్వామి సన్నిధానం స్వాములు ధన్యవాదాలు తెలిపారు. సోమయ్య ,సందీప్, రాజేష్ సన్నిధాన సభ్యుల అధికసంఖ్యలో పాల్గొన్నారు.



ప్రాణాలను హరించే కాలుష్యపు సిమెంట్ ఫ్యాక్టరీ మాకొద్దు

- అడవిలో కాకుండా జనవాసాల మధ్య పెట్టడం ఏంటి
- గతంలో పవర్ ప్లాంట్‌ను తరిమివేశాం
- భవిష్యత్ తరాలను నాశనం చేసే ఫ్యాక్టరీ మాకొద్దు

నవతెలంగాణ-రామన్నపేట

ఉన్నంతలో ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నాం. వ్యవసాయంతో పాటు అనేక కులవృత్తులను, ఇతర వ్యాపారాలను చేసుకుంటూ ప్రశాంతంగా ఉన్న మా గ్రామాల్లోకి, జీవితాల్లోకి కాలుష్యం వెదజల్లే సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేసి ఆదాని మమ్ములను ఏం చేయాలను కుంటున్నారంటూ అందరూ ముక్తకంఠంతో ప్రశ్నిస్తూ గో బ్యాక్ అంబుజా సిమెంట్, గో బ్యాక్ ఆదాని అంటూ నినాదాలు మిన్నంటాయి.

కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ వేదికకు భువనగిరి జాయింట్ కలెక్టర్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అధికారులు ఏర్పాటుకు సంబంధించిన ప్లాంట్ ఏర్పాటు, ముడి సరుకు దిగుమతి, గ్రైండ్ చేయు విధానం తదితర అంశాలను కూడుకొని ఉన్న నివేదికలను చదివి వినిపించారు.చదివి వినిపిస్తున్న అంతసేపు ప్రజలు ఫ్లకార్డులు పట్టుకొని గో బ్యాక్ అంబుజా అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజలు తమ అభిప్రాయాన్ని ఇక్కడ తెలియజేయాలని, ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందని, మీ అభిప్రాయం మేరకే నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని నాశనం చేసే సిమెంట్ ఫ్యాక్టరీ వద్దే వద్దన్నారు.ఎక్కడో అడవిలో పెట్టాల్సిన ఈ సిమెంట్ ఫ్యాక్టరీని జనవాసాల మధ్య పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రాంతం నుండి ధర్మారెడ్డిపల్లి కాల్వ వెళుతుందని ఇది పూర్తిగా కలుషితమై పంటలు దెబ్బతింటాయని, దుమ్ము, దూళి ఎగిసి పడటం వల్ల పశు గ్రాసం కూడా దొరికే పరిస్థితి ఉండదన్నారు. చేనేత వృత్తిదారుల, గీత కార్మికుల, గొర్రెల మేకల పెంపకం దారుల వృత్తులు నాశనం అవుతాయన్నారు. రూ.కోట్లు ఖర్చుపెట్టి పర్యావరణాన్ని కాపాడుతామని మీరు చెప్పే మాటలు నమ్మొద్దన్నారు.



ఫ్యాక్టరీని ఎత్తువేయాలని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రాణాలను హరించే ఈ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవద్దని, తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రైతులు ఏం పాపం చేశారని ఫ్యాక్టరీ పెట్టి మా బతుకులును నాశనం చేయడం తగదని ఆయన అన్నారు. సేవ్ నాయకులు కల్లూరి మల్లేష్ మాట్లాడుతూ గతంలో కాలుష్యాన్నిచ్చే పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని వస్తే ఉద్యమాలతో తరిమికొట్టామని ఇప్పుడు ఈ ఫ్యాక్టరీ కూడా తరిమి కొడతామని హెచ్చరించారు. ఇక్కడ వారసత్వ సంపదకు నష్టం జరుగుతుందన్నారు.ఫ్యాక్టరీ వద్దే వద్దంటూ నినాదించారు. మాజీ సర్పంచ్ గంగుల వెంకటరాజారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడి సన్న చిన్న చిన్న రైతులు జీవిస్తున్నారని, ఇక్కడ ముడి సరుకు కూడా లభించదని, సౌకర్యాలు లేని ఈ ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టడం ఏంటని ప్రశ్నించారు.ఈ ఫ్యాక్టరీని అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.టీడీపీ రాష్ట్ర నాయకులు రాపోలు నర్సింహ మాట్లాడుతూ నాలుగు గ్రామాలకు కిలోమీటర్ దూరంలోనే జనావాసాల మధ్య సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టడం వల్ల కాలుష్యం ఏర్పడుతుందన్నారు.సిరిపురం రామన్నపేట బోగారం గ్రామాలలో చేనేత వృత్తిదారులు అధికంగా ఉన్నారని,వారంతా వస్త్రాలను నేయలేరన్నారు.మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్‌బాబు మాట్లాడుతూ భవిష్యత్‌తరాలను నాశనం చేసే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనీయబోమన్నారు.ఇక్కడ ఏర్పాటు చేయడంలో వారి ఉద్దేశమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు.నాయకులను అరెస్ట్ చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేస్తారా అని ప్రశ్నించారు. ఫ్యాక్టరీని పెట్టనివ్వబోమని



తెలిపారు. నాయకులు పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, జల్లెల పెంటయ్య ఎండి రేహన్, బొడ్డుపల్లి వెంకటేశం, బోయపల్లి నాగరాజు కందుల హనుమంతు, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, కడారి స్వామియాదవ్, గాదెశోభారాణి, బోదాసు శిరీష పృథ్వీరాజ్, ఎండి మజీద్, పోచబోయిన మల్లేశం పాల్గొని ఫ్యాక్టరీ వద్దని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభిప్రాయ సేకరణకు భారీగా తరలొచ్చిన జనం

రామన్నపేటలో ఆదాని గ్రూప్ సంస్థ ఏర్పాటు చేస్తున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంతంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి మండలంలోని రామన్నపేట, కొమ్మాయిగూడం సిరిపురం వెల్లంకి జనంపల్లి, ఇస్కిల్ల, నిదాన్‌పల్లి, బోగారం, చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు.కొందరు ద్విచక్ర వాహనాలపై రాగా మరికొందరు ట్రాక్టర్లలో, ఆటోలలో, మరి కొందరు నడుచుకుంటూ తరలివచ్చి అఖిలపక్షం, పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ ప్రాంగణం వద్ద ఫ్లకార్డులతో నల్లజెండాలు పట్టుకొని ధర్నా నిర్వహించారు.గో బ్యాక్ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అంటూ ఇచ్చిన నినాదాలు ప్రాంగణమంతా మారుమోగాయి.స్వచ్ఛంద సంస్థలు, బాల్ అసోసియేషన్, అన్ని కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారిని తన్ని తరిమిన ప్రజలు

ప్రభుజాభిప్రాయ సేకరణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఇతర జిల్లాల నుండి వచ్చి ప్రాంగణంలో కూర్చున్న వారిని నాయకులు, ప్రజలు గుర్తించి మీది ఏ ఊరెక్కడా అని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకపోవడంతో ఇక్కడి నుంచి



వెళ్లిపోవాలని హెచ్చరించారు.వాగ్వివాదం చేసిన వారిని నెట్టువేస్తూ సభా ప్రాంగణం నుంచి బయటకు వెళ్లగొట్టారు.దుమ్ము, ధూళితో మేము చనిపోవాలా ..మా భవిష్యత్ తరాలు నాశనం కావాలా.. మీరెవ్వరు రా.. ఇక్కడికి రావడానికి అంటూ వారిని తరిమివేశారు.పోలీసులు జోక్యం చేసుకొని ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారిని అక్కడి నుండి వెళ్లగొట్టారు.

ఆదాని సొమ్మంతా మాదే అన్నం తింటే తప్పేంది
వివిధ గ్రామాల ప్రజలు

ప్రజాభిప్రాయ సేకరణకు తరలివచ్చే ప్రజల కోసం ఆదాని గ్రూప్ అంబుజా సిమెంట్ కంపెనీ యాజమాన్యం పొల్యూషన్ బోర్డు సూచన మేరకు 2వేల మందికి భోజనం వసతులు కల్పించారు.అఖిలపక్షం పర్యావరణ పరిరక్షణవేదిక నాయకులు ఆదాని భోజనం చేయొద్దని సూచించారు.దీంతో కొందరు ఆదాని సొమ్మంతా మనదేనని, అన్నం తింటే తప్పేంటని అన్నం తిన్నంత మాత్రాన ఫ్యాక్టరీకి అనుకూలంగా ఉన్నట్లు కాదని పేర్కొన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ కట్టడాన్ని సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.

భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
పర్యవేక్షించిన భువనగిరి డీసీపీ రాజేశ్‌చంద్ర

ప్రజాభిప్రాయ సేకరణకు అవంతరాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు





చేసుకోకుండా ఉండడానికి ఇతర ప్రాంతాల నుంచి భారీ ఎత్తున పోలీసులను రప్పించి బందోబస్తును ఏర్పాటు చేశారు.సున్నితమైన అంశమైనందున ఎక్కడ కూడా దురుసుగా వ్యవహరించకుండా, ఎవర్ని నిందించకుండా, ఎవరిపై నా ఆగ్రహం వ్యక్తం చేయకుండా శాంతిభద్రతల పర్యవేక్షణ భువనగిరి డీసీపీ రాజేశ్‌చంద్ర, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, ఏసీపీ రవికిరణ్‌రెడ్డి నిర్వహించారు. ఫైర్,సేఫ్టీ అధికారులు కూడా ఫైరింజన్‌తో అక్కడకు చేరుకొని పర్యవేక్షించారు.రామన్నపేట సీఐ నిగిడాల వెంకటేశ్వర్లుతో పాటు పదిమంది సీఐలు, 20 మంది ఎస్ఐలు, 200 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యాదయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

నవతెలంగాణ -మోటకొండూర్

మోటకొండూరు పట్టణానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు శిరబోయిన యాదయ్య అనారోగ్యంతో బుధవారం రోజు అనారోగ్యంతో మృతి చెందారు.అతని మరణం సీపీఐ(ఎం) ఉద్యమానికి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు అన్నారు. పార్టీ మండల కమిటీ సభ్యులతో అతని పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి రెండు నిమిషాలు మౌనం పాటించి మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతను చిన్ననాటి నుండి ఎర్రజెండా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనేవారన్నారు.గ్రామంలో పార్టీ నిర్వహించిన ప్రజా అనేక ఉద్యమాల్లో ముందుండే వారన్నారు.ఈ గ్రామంలో ముఖ్యంగా ఇండ్లు, స్థలాలు, వృద్ధాప్య పెన్షన్ల కోసం, వ్యవసాయ కూలీల కోసం, రైతుల హక్కుల కోసం, మహిళా హక్కుల కోసం, అనేక పోరాటంలో పాల్గొన్నారన్నారు.కార్యకర్తలకు స్ఫూర్తిగా ఉంటూ సలహాలు,సూచనలు చేసేవారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొల్లుయాదగిరి, మండల కమిటీ సభ్యులు



బందెలపోచయ్య, పట్టణకార్యదర్శి వడ్డెబోయిన మహేందర్, చెరుకుఅనిల్, మామిడాల కనకయ్య, సిరబోయినఐలయ్య, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రభుత్వాలు మారిన విద్యార్థుల జీవితాలు మారడం లేదని, ప్రభుత్వ వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం యాదాద్రి కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు.అనంతరం కలెక్టరేట్ పరిపాలన అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు బకాయిలను ఈనెల 27వ తేదీలోపు విడుదల చేయాలని, లేనియెడల ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడేండ్ల నుండి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదల కాకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రయివేట్ డిగ్రీ, పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎల్లం మహేశ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, సహాయకార్యదర్శి మారపాక లోకేష్, జిల్లా సమితి సభ్యులు రాంపాక చందు, సాయిచరణ్, నాయకులు ఉదయ్ కిరణ్ సుమన్,విల్సన్, రజిత, ప్రవళిక,సోనీ, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన బిడ్జి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మచన్‌పల్లి నుండి హాజీపురం వరకు నిలిచిపోయిన బిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు డిమాండ్ చేశారు.మండలంలోని మార్యాల గ్రామంలో ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు.నిలిపివేసిన బిడ్జి నిర్మాణపనులను వెంటనే నిర్మించాలని, కొన్ని రోజుల నుండి ఎక్కడ వేసిన గొంగడి ఉన్నదన్నారు.ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పంట పొలాల్లోకి వెళ్లే రైతులు వ్యవసాయ కూలీలు పశువుల కాపర్లు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ఒకవైపు వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో ఎరువులు విత్తనాలను తీసుకుపోవడానికి పంట పొలాల్లోకి వెళ్లే ట్రాక్టర్లు రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే నిలిచిపోయిన బిడ్జి నిర్మాణపనులను చేపట్టి బిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

ఇంజియన్ నగరంలో పర్యటించిన భువనగిరి ఎంపీ, తెలంగాణ మంత్రులు

నవతెలంగాణ-భువనగిరి


దక్షిణ కోరియాలోని ఇంచియాన్ నగరంలో భాగమైన చియోంగ్న, సాంగడో, య్యెన్గజంగ్ మూడు అంతర్జాతీయ స్మార్ట్ సిటీలను తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహా దారులు వేం నరేందర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, ప్రకాష్‌గౌడ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ అధికారులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం కోసం 2003లో ఇంచియాన్ ఫ్రీ ఎకనామిక్ జోన్ స్థాపించబడిందన్నారు. ఫైనాన్స్ టూరిజం వ్యాపారం కోసం ఒక ఐటీబీటీ హబ్‌ను నాలెడ్జ్, సర్వీస్ ఇండస్ట్రీని స్థాపించారన్నారు.ఇది లాజిస్టిక్స్,టూరిజంపై దృష్టి సారిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డైరెక్టర్ యుంగ్ జే సన్‌తో పాటు సభ్యులు కియాన్, చాగిల్ సాంగ్, అధికారులు పాల్గొన్నారు.



మూత ఏర్పాటు చేయరా...!

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో నీటిసరఫరా గేట్ వాల్స్‌కు గుంతలపై మూతలు లేక స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.3వ వార్డులో వాటర్‌ఫిల్టర్ ముందు ఉన్న గుంతకు మూత లేక పోవడంతో స్థానికులు దానిపై రాయి పెట్టి మూసేశారు.ద్విచక్ర వాహనాల రాకపోకలకు, రాత్రివేళ ప్రమాదాల బారిన పడుతున్నారు.



మదర్‌డైయిరీ పాల ధరలను తగ్గించొద్దు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మదర్‌డెయిరీ పాల ధరలను తగ్గించాలని కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మండలపరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో బుధవారం పాడి రైతుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, ఆందోళన నిర్వహించారు.కార్యక్రమానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, రైతుసంఘం మండల ఉపాధ్యక్షులు వీర్లగడ్డ పాల సంఘం సొసైటీ చైర్మెన్ కందకట్ల సాయిరెడ్డి మద్దతును తెలియజేసి మాట్లాడుతూ మదర్ డెయిరీ పాలక వర్గం రైతుల సంక్షేమం కోసం పని చేయాల్సింది పోయి పాల ధరల్ని తగ్గించి పాడి రైతులను ఇబ్బందులకు గురి చేయడం ఏంటని ప్రశ్నిం చారు. వెంటనే పాలకవర్గం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని పాల ధరలను పెంచాలని రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు దయ్యాల మల్లేశం,కందడి శ్రీనివాస్‌రెడ్డి, లోడే మల్లేశం, దయ్యాల సత్యరాములు,గ్రామ పాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలకు జట్ల ఎంపిక



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

అంతర్ విశ్వవిద్యాలయం తమిళనాడు వేదికగా జరగనున్న అంతర విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీలకు ఎంజీ యూనివర్సిటీ స్పోర్ట్స్‌బోర్డ్ ఆధ్వర్యంలో బుధవారం ఎంపికలు నిర్వహించారు. రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఓఎస్‌డీ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి ప్రారంభించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షకులు శ్రీనివాస్ మరియు భాస్కర్ ఆధ్వర్యంలో 12 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ సెక్రటరీ డా హరీష్ కుమార్ తెలిపారు. ఈ క్రీడాకారులు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ తమిళనాడు వేదికగా జరగనున్న అంతర విశ్వవిద్యాలయ కబడ్డీ పోటీల్లో ఎంజీయూ కు ప్రాతినిధ్యం వహిస్తారు. ఎంపికల్లో డా మురళి, డా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై శిక్షణ ఐఏఎస్‌ల పరిశీలన

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ అభివృద్ధి పథకాల పైన శిక్షణ ఐఏఎస్‌ల బృందం బుధవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామాన్ని సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాల పనితీరు అంగన్వాడీకేంద్రం, ప్రభుత్వ పాఠశాలను, ఆరోగ్య ఉపకేంద్రం సమబావ సంఘాల సభ్యులతో పథకాల పైన ఆరా తీసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు నాన్నతో కూడినటువంటి భోజనాన్ని వడ్డించాలన్నారు. వీరి వెంట జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఎంపీడీవో బాలరాజురెడ్డి, మిషన్ భగీరథ ఏఈ మాలాద్రి, గ్రామ కార్యదర్శి ధన్‌సింగ్, తదితరులు ఉన్నారు.



త్రిబుల్‌ఆర్ భూ నిర్వాసితుల సమావేశం బహిష్కరణ

- ఆర్డీఓ,తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలకేంద్రంలో త్రిబుల్‌ఆర్ 3జీ నోటిఫికేషన్ భూ నిర్వసితుల సమావేశాన్ని రైతులు బుధవారం బహిష్కరించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ త్రిబుల్‌ఆర్ అలైన్మెంట్ మార్చాలని నినాదం చేస్తూ భూసేకరణకు ఒప్పుకోమని నార్త్ సైడ్ త్రిపల్ ఆర్ అలైన్మెంట్‌ను ఓఆర్ఆర్ నుండి 28 కిలోమీటర్లకు పరిమితం చేశారని,తద్వారా చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండు మూడు భాగాలుగా విడిపోతుందన్నారు.40 కిలోమీటర్లకు అలైన్మెంట్ మార్చితే మున్సిపాలిటీ విడిపోకుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని, మున్సిపాలిటీ లోని భూముల బహిరంగ మార్కెట్ వాల్యూ సుమారుగా 2-5 కోట్లు,హెచ్ఎండీఏ ప్లాట్లు గజానికి సుమారుగా రూ.20వేలు ఉండగా, ప్రభుత్వం మాత్రం నష్టపరిహారం ఎకరానికి రూ.20 నుంచి రూ.30 లక్షలు, హెచ్ఎండీఏ ప్లాట్లలో గజానికి రూ.5వేల నుండి రూ.6 వేలు వరకే ఇస్తా మంటున్నారని ఆరోపించారు.గతంలో తమ భూములను ప్రభుత్వ ప్రాజెక్టులు అయిన నేషనల్ హైవేల కోసం,విద్యుత్‌స్తంభాల కోసం, నీటి కాలువల కోసం కోల్పోయామని ఇప్పుడు త్రిబుల్‌ఆర్ వలన ఉన్న కాస్త భూమి కోల్పోతున్నామని, దీనివలన రైతులు బిచ్చగాళ్ళు అయిపోయే పరిస్థితి వచ్చిందని వాపోయారు.సౌత్ సైడు త్రిబుల్‌ఆర్ అలైన్మెంట్ ఓఆర్ఆర్ నుండి 40 కిలోమీటర్లకు చేస్తున్నట్లుగా నార్త్ సైడ్ అలైన్మెంట్ ను కూడా శాస్త్రీయబద్ధంగా 40 కిలోమీటర్లకి మార్చాలని లేదా బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇస్తూ జీవనోపాధి కల్పించాలని చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్‌కుమార్‌ను, చౌటుప్పల్ తహసీల్దార్‌ను కలిసి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు, సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, చౌటుప్పల్ మాజీ జెడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, బీజేపీ మండల నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, రైతుసంఘం నాయకులు బూరుగుకృష్ణారెడ్డి, సంతగళ్ళ మల్లేష్‌గౌడ్, వందలాది భూ నిర్వాసితులు, ప్లాట్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పరిపుష్టి సాధించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు.బుధవారం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.పభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అందుబాటులో ఉంచిందని, మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు ఈ పథకాలు ఉపయోగపడతాయని తెలిపారు.ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ నాగుల వంచ వెంకటేశ్వరరావు, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ శోభారెడ్డి, మెప్మా ఇన్‌చార్జి సీహెచ్.పద్మ, ఆర్పీలు, మహిళాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చిన్న తరహా పరిశ్రమలకు అండగా ప్రభుత్వం

- టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



తెలంగాణ రాష్ట్రంలో చిన్న తరహా పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రాయరావ్ పేట గ్రామ పారిశ్రామిక ప్రాంతంలో పరిశ్రమ యజ మానులు తమ ప్రాంత అభివృద్ధి కొరకు నూతన కమిటీని ఎన్నుకొని ప్రమాణ స్వీకారం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిన్న పరిశ్రమలను చిన్న చూపు చూస్తుందన్నారు.ఈ ప్రాంత పరిశ్రమల అభివృద్ధి కొరకు మౌలిక సదుపాయాలు అందిస్తామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తో చర్చించి పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు.ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పడం వల్ల ఈ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉద్యోగం అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పరిశ్రమ యజమానులపై ఉంటుందని పేర్కొన్నారు.ఈ ప్రాంత వారికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత మీ అందరిపైనా ఉందన్నారు.కమిటీ అధ్యక్షులుగా బాలనర్సింహాగౌడ్, ఉపాధ్యక్షులుగా నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నరేందర్‌రెడ్డి, కోశాధికారిగా నాగచారి, జాయింట్ సెక్రెటరీ గోవింద్ తివారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జ్యోతి మహేందర్‌రెడ్డితో పాటు కమిటీ అడ్వైజర్లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా 8 మందిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాసరెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర సంతోషరమేష్, మాజీ ఎంపీటీసీ ఎరుకల పాండురంగంగౌడ్‌తో పాటు పారిశ్రామిక యజమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలుకేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రైతులు ప్రభుత్వ కొనుగోలుకేంద్రాల్లో మాత్రమే ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి అన్నారు.పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన కొనుగోలుకేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.వర్షాలు పడుతుండడం వలన రైతులు వ్యవసాయ పొలం వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు.రైతులు పండించిన చివరి వడ్ల గింజవరకు కొనుగోలు చేస్తామని రైతులు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ సురేష్‌నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు కిషన్‌నాయక్, బొడ్డుపల్లి గాలయ్య, ఉప్పల కృష్ణ, ముత్యాల అంజయ్య, బెల్లంకొండ పారిజాత శంకరయ్య, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, ఏపూరి సతీష్, మందుగుల బాలకృష్ణ, భిక్షపతినాయక్, నోముల మాధవరెడ్డి, కూన్‌రెడ్డి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం... అపార నష్టం

- భారీ వర్షానికి పడిపోయిన పంటపొలాలు
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-నిడమనూరు



ఆరుగాలం కష్టపడి, వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వరి పంటలు సాగు చేస్తే గత రెండు రోజులుల్లో కురిసిన భారీ వర్షాలకు చేతికందవచ్చిన పంట పడిపోయింది. దీంతో రైతుల ఆరుగాలం రెక్కల కష్టం వర్షార్పణం అయ్యిందని రైతులు ఆక్రంధన చెందుతున్నారు. మండలంలోని తుమ్మడం, పార్వతిపురం, రాజన్నగూడెం నారమ్మగూడెం, వాళ్లబాపురం గుంటపల్లి, వేంపాడ్, నిడమనూరు తదితర గ్రామాల్లో భారీ వర్షం కారణంగా పంట పొలాలు పూర్తిగా నెలమట్టం అయ్యాయి. మండలంలో దాదాపు 35వేల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేస్తున్నారు. గత ఏడాదిలో వర్షాలు సరిగా కురవక నీటి సౌకర్యం లేకపోవడంతో చెరువులు బోరు సౌకర్యం ఉన్న రైతులు మాత్రమే కొద్దీ పాటి వరి సాగు చేపట్టారు. కానీఈ ఏడాది భారీగా వర్షాలు కురిసి నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో వరి సాగును ఎక్కువ స్థాయిలో రైతులు సాగు చేస్తున్నారు. కానీ అనూహ్యంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చేతి కొస్తున్న వరి పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ముప్పై ఐదు వేల ఎకరాల్లో చేపట్టిన వరి సాగులో మంగళవారం కురిసిన వర్షానికి దాదాపు 550ఎకరాల్లో పంట నెలమట్టం అయినట్టు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. గుంటి పల్లి గ్రామానికి చెందిన రాపర్తి సత్యనారాయణ సుమారు ఆరు ఎకరాల్లో వరి పంట సాగు చేయగా అందులో దాదాపు నాలుగు ఎకరాలు పూర్తి స్థాయిలో పంట నెల మట్టం అయ్యి దెబ్బతిన్నది. సుమారు రూ.3లక్షల పంట నష్టం సంభవించిందని రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. దెబ్బతిన్న పంటలకు నష్టపరుహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు.

చేతివృత్తుల వృత్తి రక్షణ, వృత్తి సంక్షేమం కోసం ఐక్య ఉద్యమాలు కొనసాగిద్దాం

- వృత్తిదారులసమన్వయ కమిటీ జిల్లా నాయకులు బండ శ్రీశైలం ,జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్



చేతివృత్తుల వృత్తి రక్షణ, వృత్తి సంక్షేమం కోసం ఐక్య ఉద్యమాలు కొనసాగిద్దామని వృత్తిదారులసమన్వయ కమిటీ జిల్లా నాయకులు బండ శ్రీశైలం ,జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ పిలుపునిచ్చారు.చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ నల్లగొండ జిల్లా సదస్సు బుధవారం దొడ్డి కొమరయ్యభవన్‌లో అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన ఆర్థికసరళీకరణ విధానాల వలన గీత, చేనేత గొర్రెలు మేకలు, మత్స్య, రజక, క్షౌర, కుమ్మరి, కమ్మరి ,వడ్రంగి కంసాలి, పూసల ,మేదర ,వడ్డెర, గంగిరెద్దులు, కాటికాపర్లు, దూదేకుల , సంచార జాతులు బుడిగజంగాలు, కాటికాపర్లు , పొడపత్ర వృత్తిదారులందరూ వారి వారి వృత్తుల సమస్యలతో ప్రభుత్వ విధానాల కారణంగా గ్రామీణ ప్రాంతంలో చేతివృత్తులు కునారిల్లి పోతున్నాయని విమర్శించారు.అధికారంలోకి ఏ రాజకీయ పార్టీ వచ్చినా జెండాలు మారుతున్నాయి తప్ప వృత్తిదారుల బతుకులు మారడం లేదన్నారు. వృత్తిదారులకు సంక్షేమ పథకాల పేరుతో కోట్లల్లో బడ్జెట్ ప్రకటిస్తున్న ఆచరణలో ఊరుకో కోడి ఇంటికో ఇక అనే చందంగా ప్రకటించిన బడ్జెట్‌ను కూడా ఆచరణలో ఖర్చు చేయడం లేదన్నారు.వృత్తిదారుల విషయంలో వారి విధానాలు ఒకే రకంగా అవలంబిస్తూ పెట్టుబడిదారులకు రాయితీలు కల్పిస్తూ అన్ని వృత్తుల్లోకి బహుళజాతి సంస్థలను పెట్టుబడిదారులను తీసుకొస్తున్నారని దీని కారణంగా గ్రామీణ ప్రాంతంలో వృత్తులు వదులుకొని వారి వద్ద ఉపాధి కోసం పనులు చేసే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.విభజించి పాలించే పద్ధతిని అవలంబిస్తూ అరకొర సంక్షేమ పథకాలు ఆశ చూపుతూ వృత్తుల ఐక్యతను దెబ్బతీస్తూ కులాల వారిగా వృత్తుల వారీగా విభజించి ఎన్నికల సమయంలో కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ మోసం చేస్తున్నారని పేర్కొన్నారు.వృత్తులను రక్షించుకోవాలంటే సంఘటిత ఐక్య ఉద్యమాల ద్వారానే ఈ ప్రభుత్వాల విధానాలను తిప్పి కొట్టాలని కోరారు.నియోజకవర్గస్థాయిలో మండల స్థాయిలో, గ్రామీణ స్థాయిలో వృత్తిదారుల సమన్వయ సదస్సులు నిర్వహించి పాలక ప్రభుత్వాల విధానాలను ఎండగడుతూ వృత్తిదారులను చైతన్యపరిచి పోరాటాల వైపు మళ్ళించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు,అధ్యక్షులు కొండ వెంకన్న, రాచకొండ వెంకన్న, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్,రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దలు, కంసాలి స్వర్ణకారుల సంఘం రాష్ట్ర నాయకులు కన్నెకంటి సత్యనారాయణచారి, కుమ్మరి సంఘం నాయకులు చిట్టి మల్లలింగయ్య ,గీత సంఘం నాయకులు జే.ధనంజయ, గోపాల్, సురుగల యాదయ్య, సత్తయ్య, వీరయ్య,చేనేత సంఘం నాయకులు గడ్డం దశరథ, లింగయ్య, శ్రీరంగం, మేదర సంఘం నాయకులు నోముల రవి, క్షౌరసంఘం నాయకులు కే .అంజయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ, పెన్షనర్ల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కార్మిక సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. బుధవారం సీఐటీయూ స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు మారిన సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల ప్రకారం 51 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని రెండో వేతన సంఘం సిఫారసుల నివేదికను తెప్పించుకొని అమలు చేయాలన్నారు. అందరికీ ఈహెచ్ఎస్ అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. జీవో 317 ను సమీక్షించి బాధితుల ఫిర్యాదుల అన్నింటిని పరిష్కరించాలన్నారు, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా నాయకులు చల్లా చంద్రారెడ్డి, డివై ఎఫ్ ఐ పట్టణ కార్యదర్శి పల్లా బిక్షం, కృష్ణయ్య, తక్కెళ్లంపల్లి యేసు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చింతపల్లి



ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని టీస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని గడియగౌరారం జిల్లా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యూటీఎఫ్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్యతో కలిసి టీఎస్ యుటిఎఫ్ బలపరిచిన ప్రస్తుత ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ టేబుల్ స్టిక్కర్స్‌ను విడుదల చేసి మాట్లాడారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని శాసనమండలిలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై పలుమార్లు ప్రస్తావించి పరిష్కరించుకోవడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వ విద్యారంగబలోపేతానికి, పారిశుద్ధ కార్మికుల నియమాకానికి, వివిధ రకాల కోర్టు కేసులు పరిష్కరించి ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు, వివిధ కేటగిరీల పాఠశాలలో మోడల్ స్కూల్స్, గిరిజన గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల బదిలీలు ఎమ్మెల్సీ కృషి వల్ల జరిపించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వెంకటేశం, ఎన్. వెంకటేశ్వర్లు, బి కృష్ణయ్య, శ్రీలత, వాణికుమారి, భాగ్యలక్ష్మి, హేమ, సువర్ణ, అన్నపూర్ణ, పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలపరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని ఎస్ఎఫ్ఐ మండలకమిటీ ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వెంటనే విద్యాశాఖ మంత్రి పదవి భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో మండల పరిషత్ పాఠశాలలలో స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన కార్మికుల కు వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి మైసోల్ల నరేందర్, పట్టణ నాయకులు ఏసోఫ్, చేగూరి లక్ష్మణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగునికి చేతికర్రలు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందినతోటి వికలాంగుగైడన తిరుమల భాస్కర్‌కు, వికలాంగుల సంఘం నాయకులు నడవలేని పరిస్థితి తెలుసుకొని, చేతి కర్రలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి సంఘం డైరెక్టర్లు గుజ్జా అశోక్, బండ జహంగీర్, సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇచ్చిన స్థలంలో..

ధాన్యం కొనుగోలుకేంద్రం ఏర్పాటు చేయొద్దని వినతి

నవతెలంగాణ-చండూరు



గట్టుప్పల మండలంలోని తేరట్‌పల్లిలో గ్రామంలో గతంలో ఇండ్లులేని పేదలకు గుర్తించిన స్థలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన వ్యక్తం చేసి నిరసన చేపట్టారు. అనంతరం ఆర్ఐ సురేష్‌కు, పోలీస్‌స్టేషన్‌లో గుతా_వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం మాకిచ్చిన ఇండ్ల స్థలాలలో అధికారులు హద్దులు చూపించక పోవడంతో జాప్యం జరుగుతుందన్నారు. ఓపక్క రైతులు ఆక్రమించుకున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ దృష్టికి లబ్ధిదారులు తీసుకొచ్చారన్నారు.స్పందించిన ఆర్డీఓ సంఘటనాస్థలానికి చేరుకొని మీకు ప్రభుత్వం ఇచ్చిన భూములు మీవేనని చెప్పి ఆక్రమించుకున్న రైతుకు ఇందులోకి రావొద్దని సూచించారన్నారు.కంపచెట్లు మొలిచిన ఈ భూమిలో లబ్ధిదారులు ఇంటికి రూ.2వేల చొప్పున రూ.3 లక్షలు జమ చేసి ఆ స్థలాన్ని చదునుగా చేసి ప్రయివేట్ సర్వేస్‌తో గతంలోనే హద్దురాళ్లు నాటించుకున్నారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో లబ్ధిదారులు, గ్రామస్తులు ఉన్నారు.

పట్టాలను రద్దు చేయడం సరికాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ సీలింగ్ భూముల పేరిట పట్టాలను రద్దు చేయడం సరికాదని రైతులు రామాంజనేయులు, వింజం ముసలయ్య, సాధినేని శ్రీనివాస్‌రావులు అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దామరచర్ల మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని సర్వే నెం.67లో 14.28 ఎకరాల పట్టాభూమి. 1991-92 నుంచి రెవెన్యూరికార్డుల్లో, పహాణీల్లో అటులపై ధరణిలోనూ పట్టాభూమిగా నమోదై ఉన్న భూమిని 2022లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాలను పొందడం జరిగిందన్నారు. తాళ్లవీరప్పగూడెంలో తన మేనమామ జమ్మిగుంపుల దుర్గయ్య వద్ద కొనుగోలు చేసిన 2.25ఎకరాల సీలింగ్ భూములుగా చూపి ఏకపక్షంగా పట్టాలు రద్దు చేయడం దారుణమన్నారు. నిన్నటి వరకు ధరణిలో పట్టాభూమిగా ఉన్న సర్వే నెం.61లోని భూమిని నేడు ప్రభుత్వ భూమిగా మార్చారని అన్నారు. కనీసం నోటీసులు కూడా జారీ చేయకుండా తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పట్టాలను రద్దు చేయడంపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. 30 ఏండ్లకు పైగా పట్టా భూమిగా ఉన్న సర్వే నెం.61లోని మా పేరున కలిగిన భూమిని రాత్రికిరాత్రే ప్రభుత్వ భూమిగా మారడంపై ఎవరి ప్రమేయం ఉందనే విషయంపై రెవెన్యూ ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలించాలన్నారు. దురుద్దేశ్యంగా పట్టాలను రద్దు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందాలి



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రైతులు పండించిన పంటను మార్కెట్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మెన్ అందాల లింగం యాదవ్ మాజీ సర్పంచ్ హరీష్‌యాదవ్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని పీఏసీఎస్ జూలూరు ఆధ్వర్యంలో పిల్లాయిపల్లి,జగత్‌పల్లి, పెద్దగూడెం, కప్‌రాయిపల్లి, పెద్దరావులపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ డైరెక్టర్ రేణిగుంట్ల లాలయ్య యాదవ్, కుక్క దానయ్య,ఆర్ఐ వెంకటరెడ్డి వివిధ గ్రామాల మాజీసర్పంచులు ఎల్లారెడ్డి,, పద్మారెడ్డి, రేణుకా నర్సింగరావు, గోడలప్రభాకర్, బలమని సుదర్శన్,ఎంపీటీసీలు రైతులు సంఘ సీఈవో రెబ్బస్ నరసింహ, భూషసతీష్‌చారి, బుచ్చిరెడ్డి, కందాలయాదిరెడ్డి, నర్సిరెడ్డి, కాసుల అంజయ్య, దయాకర్, నర్సింహ,నక్కాల గోవర్ధన్, ఏనుగు దర్శన్‌రెడ్డి, మోటే బాలు,సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు, సామాజిక వేత ధీరావత్ హన్యానాయక్ అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆశ్రమ చిన్నారులతో కలిసి జిల్లా ఎస్పీ శరత్ పవర్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు కాపాడటమే ధ్యేయంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళలు. చిన్నారులపై వెలుగు చూస్తున్న దాడులు సమాజానికి తలవంపులు తెచ్చే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హత్యలు. అత్యాచారాలు. దాడులు నిత్య కృత్యమయాయని వాపోయారు. మహిళల రక్షణ కోసం పటిష్టమైన చట్టాలు అమలు జరిపినప్పుడే దోషులకు కఠిన శిక్షలు పడతాయని చెప్పారు. ఆయన వెంట రమాబాయి. సుధారాణి. ఆశ్రమ చిన్నారులు ఉన్నారు.

కొనుగోలు సెంటర్లలో కొనుగోలును మొదలుపెట్టాలి

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. బుధవారం డీఎం హరీష్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని ఆర్జాలబావి, అదేవిధంగా చర్లపల్లిలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 375 కేంద్రాలకుగాను 326 కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ధాన్యం కొనుగోలను చేపట్టినట్లు వివరించారు. సన్న ధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా 80 కేంద్రాలను ఓపెన్ చేసినట్టు పేర్కొన్నారు. ఇప్పటివరకు 1400 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేశామన్నారు.కొనుగోలు చేయని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అరెస్టు , మోత్కూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

నవతెలంగాణ-మోత్కూర్

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు రామన్నపేటలో ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వెళుతున్న మాజీ ఎంపీ ,బీఆర్ఎస్ సూర్యాపేట అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్‌ను బుధవారం రామన్నపేటలో పోలీసులు అరెస్టు చేసి ఆయన్ను మోత్కూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఆయన వెంట బీఆర్ఎస్ మోత్కూర్ నాయకులు, మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు కొండ సోమమల్లు,మాజీ సర్పంచ్ బయని పిచయ్య,జిల్లా నాయకులు మర్రి అనిల్‌కుమార్, కూరెళ్ల పరమేష్ ఉన్నారు.

అడ్డగూడూర్ ప్రెస్‌క్లబ్ కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ కోసం స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ అధికారులు ప్రెస్‌క్లబ్ కొరకై స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలుకు మండల విలేకర్లు ఇటీవల వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే ప్రెస్ క్లబ్ కొరకై స్థలాన్ని పరిశీలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈక్రమంలో బుధవారం రైతు వేదిక దగ్గరిలో ఉన్న స్థలాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించారు. సర్వే చేసి ప్రెస్‌క్లబ్ కొరకు స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజేష్ , సర్వేయర్ భూక్యానాయక్, అడ్డగూడూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కడియం సంజీవ, విలేకర్లు నోముల ఉపేందర్, రెవెన్యూసిబ్బంది సోమయ్య పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా అందజేత

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి జిల్లా సెర్ప్ సంస్థలో 23 ఏండ్లుగా ఏపీఎంగా పనిచేసిన గంట లింగయ్య యాదవ్ ఏప్రిల్ 18,2024న అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబానికిసెర్ప్ సంస్థ నుంచి రూ.10 లక్షలు, రూ.1.80లక్షల చెక్కులను ఆయన నామిని గంట సుమలతకు కలెక్టర్ హనుమంతు కే.జెండగే అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ టి.నాగిరెడ్డి, హెచ్ఆర్ ఏపీఎం కవిత, శ్రీనిధి ఆర్ఎం రామకృష్ణ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | అక్టోబర్ 24, 2024 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఫొటోగ్రాఫర్ మృతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం అనంతపురం గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య(52) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ.. పరిస్థితి విషమించి బుధవారం ఉదయం మరణించాడు. వివరాల్లోకెళితే.. గతవారం కోదాడ జడ్చర్ల రహదారిపై జరిగిన ప్రమాదంలో గాయాల పాలైన నాగయ్య నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి అనంతరం మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేర్చగా.. ఆయన చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మృతిచెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులున్నారు. ఆయన మృతి పట్ల తెలంగాణ మట్టిమనిషి వెనెపల్లి పాండురంగారావు, జర్నలిస్టులు కె.హమీదుద్దీన్, ఎండీ.అస్లం, ఖాజా నాజిమోద్దీన్, కె.నాగయ్య ఎస్కే.అయూబ్, వెంకన్న, నరేందర్ రెడ్డి, సైదులు, మహేష్, బాలాజీ, రామకృష్ణ, రమేష్, మట్టయ్య, అశోక్, యాదగిరి, రంగ శ్రీను, జడ్పీటీసీ దోసపాటి శ్రీనివాస్, ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మర్రి ఇలియాస్, భాస్కర్‌లు సంతాపం తెలిపారు.

సాగర్‌కు తగ్గిన ఇన్‌ఫ్లో..

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ జలాశయానికి ఎగువన శ్రీశైలం నుండి వస్తున్న ఇన్‌ఫ్లో తగ్గుముఖం పట్టడంతో బుధవారం సాగర్ డ్యామ్ గేట్లను పూర్తిగా మూసివేశారు. ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతంలో వర్షాలు కురుస్తున్న కారణంగా నాగార్జునసాగర్ జలాశయానికి వారం రోజులుగా వరదనీరు చేరుకోవడంతో డ్యామ్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేశారు. బుధవారం తెల్లవారుజాము నుండి శ్రీశైలం నుండి నాగార్జునసాగర్‌కు వస్తున్న ఇన్‌ఫ్లో తగ్గడంతో గేట్ల ద్వారా విడుదల చేస్తున్న నీటిని నిలిపివేశారు. శ్రీశైలం నుండి నాగార్జునసాగర్ కు బుధవారం నాడు 48,284 క్యూసెక్కుల నీరు వస్తుండగా కుడి కాలువ ద్వారా 10,170 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 6173క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా 29191 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా2400 క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా400 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయంలో 590 అడుగుల పూర్తిస్థాయి నీటి మట్టం ఉంది.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

రెండ్రోజులుగా కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట, లాల్ తండా, జాటోతండా, రమాల తండాలో అకాల వర్షాలతో జరిగిన నష్టాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో అకాల వర్షాల కారణంగా వరి పొలాలు పూర్తిగా నేలమట్టమయ్యాయని, రైతులు అప్పులు చేసి పంటలను పండిచిన్నపటికి అకాల వర్షాలతో వేల రూపాయలు నష్టపోయారన్నారు. అప్పులు తీసుకొచ్చి సేద్యం చేస్తే రైతులు నోటి దగ్గరికి వచ్చేసరికి వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులు తక్షణమే వర్షాలతో పడిపోయిన పంట పొలాలను పరిశీలించి, నష్టపరిహారం అంచనా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సహాయం కోసం ఆయన ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకి ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు, మండల కార్యదర్శి శేఖర్, మండల రైతు సంఘం శేఖర్ రెడ్డి, భీమ్లా నాయక్, జూమ్లు నాయక్, రవి నాయక్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అలివ్ తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 39 బ్యాటరీ ట్రై సైకిల్స్‌ను వికలాంగులకు అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక రకాల పథకాలను నిరుద్యోగులు యువతీ యువకులు వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమను ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కరివిరాల కొత్తగూడెంలోని సర్వేనెంబర్ 10లో ఉన్న 17 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎమ్మెల్యే రానున్న రోజుల్లో 17 వేల మెట్రిక్ టన్నుల గోదావరి నిర్మించనునట్లు తెలిపారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ తో పాటు ఐటిఐ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

మూసి ప్రక్షాళనల చేసే క్రమంలో ఏ పేద కుటుంబాన్ని రోడ్డున పడేసే వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాదన్నారు. మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని, అసలు గూడులేని నిరుపేదలను గుర్తించి వారికి వర్తింపచేసేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు కుమార్, తహసిల్దార్‌కి దయానందం, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సిడిపిఒ శ్రీజ, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, అంగన్వాడి సూపర్వైజర్ అనురాధ, పోషన అభియాన్ కోఆర్డినేటర్ శివ శంకర్, ఎఫ్ ఆర్ ఓ వినోద్, ఐసిపిఎస్ లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల బివెంకన్నపట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, దాసరి శీను, కలకోట్ల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా శంకర్‌రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా వరుసగా మూడవసారి కందాల శంకర్‌రెడ్డిని బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు తెలిపారు. అనంతరం శంకర్ రెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు టేబుల్ కోసం అనునిత్యం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పత్తి.. ఎక్కువ దిగుబడులు

నవతెలంగాణ-మోతె



గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఫర్ కాటన్ రీఛార్జి నాగపూర్ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని రావి పహాడ్ రైతువేదికలో అధిక సాంద్రత పత్తి ఎక్కువ దిగుబడులు అనే అంశం పై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐసీఆర్ కోయంబత్తూర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతులు మెలుకువలు పాటించడం వలన కూలీల సమస్య పెరగడంతోపాటు పత్తి దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ సమావేశంలో శాస్త్రవేత్త నరేష్ మృతిక శాస్త్రవేత్త ఏ కిరణ్ ఏఓ అరుణ రైతులు పాల్గొన్నారు

రాఘవరెడ్డి మరణం పార్టీకి తీరని లోటు

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



నారాయణ రాఘవరెడ్డి మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటని ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ధనియాకుల గురవయ్య శవిర్యాల సైదయ్యల రాజకీయ వారసునిగా మండలంలో ఉన్న ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేకమైన పోరాటాలు నిర్వహించిన రాఘవరెడ్డి అనుభవాలతో గత పది ఏళ్లుగా తమ పార్టీకి అందించి సూచనలు, సలహాలు గ్రామ సమస్యలపైన అధ్యాయాలు, పోరాటాలు నిర్వహించడం కోసం వారి యొక్క సూచనలు, సలహాలు ఎత్తుగడలు ప్రజా సమస్యలను ఎదుర్కోవడంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచటంలో ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంలో ఆయన చూపిన మార్గం మరువలేనిదని అన్నారు. అంతేకాక 13 ఏళ్లుగా తనకు సలహాలు, సూచనలు ఇచ్చిన కామ్రేడ్ నారాయణ రాఘవరెడ్డి మరణం మండల పార్టీకి తీరని లోటని, వారికి ప్రజల పక్షాన, రైతన్నల పక్షాన, కార్మికుల పక్షాన, విప్లవ జోహార్లు తెలుపుతూ, ఆయన ఆశయ సాధనకు పోరాడుతామని అన్నారు.

చెట్టు నరికిన వారిపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

ఏలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ పాఠశాలలో వేపచెట్టు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎంఈఓ వెంక టేశ్వర్లుకు వినతిపత్రం అందించి మాట్లాడారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నీడనిచ్చే పెద్ద వేపచెట్టును నరకటం బాధాకరమన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల సాకుతో ఎస్సీ కాలనీకి చెందిన సంఘ బంధం బాధ్యులు చెట్టును కోయించి, అమ్మేందుకు ప్రయత్నం చేయగా పంచాయితీ కార్యదర్శి జోక్యం చేసుకున్నారని చెప్పారు. స్పందించిన ఎంఇఓ బాధ్యుల పైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ముస్తఫా, అమరోజు చందు, ఎం యశ్వంత్, నాగరాజు, రవి, రాజేష్, శివ, అఖిల్, వాసు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా మోదీ నిర్ణయాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-నూతనకల్



కేంద్రంలో బీజేపీ మోదీ ప్రభుత్వం తీసుకున్న దేశంలో జెమిలీ ఎన్నికల నిర్వహన ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తొట్ల మల్సూర్ స్మారక భవనంలో బొజ్జ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సీపీఐ(ఎం) 8వ మండలమహాసభ పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రధాని మోడీ ఎన్నికలపై తెచ్చిన నూతన విధానం నూతన జమిలి విధానం ఒకే దేశం ఒకే ఎన్నికల పేరుతో మోడీ ప్రభుత్వం చేస్తున్న జమిలీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని వారన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. అనంతరంమూడు సంవత్సరాలు గానూతనకల్ మండలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగిన కార్యకలాపాల నిర్మాణ నివేదికను మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ప్రవేశపెట్టారు. మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు అంజ పెల్లి లక్ష్మయ్య ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ యాదగిరి, మండల నాయకులు బొజ్జ శ్రీను, చూడి మధుసూదన్ రెడ్డి గాజుల జానయ్యకందాల కృష్ణారెడ్డి కుసు సైదులు. అల్లిపురం సంజీవరెడ్డి, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, తొట్ల లింగయ్య, బత్తుల తిరుమలేష్, పంతం వెంకన్న కూసు బాలకృష్ణ బాణాల శివారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

సొంత అన్ననే హత్య చేయించిన తమ్ముడు !



అన్నదమ్ముల మధ్య భూవివాదం
ఐదుగురు నిందితుల అరెస్ట్
వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్‌రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ

భూ వివాదం నేపథ్యంలో సొంత అన్నను తమ్ముడు హత్య చేయించాడని, హత్యకు పాల్పడిన ఐదుగురిని అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్‌కు పంపినట్టు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కాకునూరి లింగయ్య, కొండయ్య, శ్రీనివాస్ ముగ్గురు అన్నదమ్ములు. వీరు 20 ఏండ్ల క్రితం గ్రామంలో ఆరు ఎకరాల భూమి కొని లింగయ్య పేరు మీద పట్టా చేయించారు. తెలిపారు. ఈ మధ్య కాలంలో లింగయ్య చనిపోవడంతో వారసులు ఎవరూ లేకపోవడంతో ఆయన వాటా భూమిని కొండయ్యకు తెలియకుండా శ్రీనివాస్ తన పేరా పట్టా చేయించుకున్నాడు. ఇద్దరికీ దక్కాల్సిన భూమిని ఒక్కడే పట్టా చేయించుకోవడమేంటని కొండయ్య గ్రామస్థుల సమక్షంలో పంచాయతీ పెట్టించాడు. దీంతో కొండయ్యను ఎలాగైనా తప్పించాలని శ్రీనివాస్ నలుగురు మనుషులు నిడమనూరు మండలం రాజన్నగూడెంకు చెందిన వేముల నాగరాజు, నల్లగొండ మండలం పానగల్‌కు చెందిన పందిరి లింగస్వామి, నల్లగొండ పట్టణం శాంతినగర్‌కు చెందిన చీరాల సురేష్, మునుగోడు మండలం గుడాపూర్‌కు చెందిన జిట్టబోయిన వెంకన్నలకు రూ.10లక్షలకు సుపారి ఒప్పందం చేసుకున్నాడు. ముందస్తుగా రూ.50వేలు అడ్వాన్స్ ఇచ్చారు. వీరు ఈనెల 14న కొండయ్య ఇంటి చుట్టు రెక్కి నిర్వహించారు. ఈనెల 18న మధ్యాహ్నం సమయంలో కొండయ్య ఒక్కడే ఇంట్లో ఉండగా వేముల నాగరాజు, పందిరి లింగస్వామి, చీరాల సురేష్, జిట్టబోయిన వెంకన్నలు ఇంట్లోకి వెళ్లి కొండయ్యను కత్తులతో పొడిచి అతన్ని బలవంతంగా ఆటోలో తీసుకెళ్తుండగా గ్రామస్థులు వెంటపడడంతో కొండయ్యను వదిలేసి నిందితులు ఆటోలో పారిపోయినట్లు తెలిపారు. మృతుని కుమారుల ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐ కృష్ణయ్యల ఆధ్వర్యంలో కేసు విచారణ చేపట్టి నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని వివరించారు. హత్యకు ప్రధాన సూత్రదారి అయిన కాకునూరి శ్రీనివాస్‌తోపాటు మిగిలిన నలుగురు నిందితులను కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు. నేరస్థుల నుంచి కత్తి, టీషర్టు, ఖాళీ మందు బాటిల్, ఆటో, ఐదు సెల్‌ఫోన్లు, రూ.15వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వంద పడకల ప్రభుత్వాస్పత్రి కోసం ఎదురుచూపులు

- ఏండ్ల తరబడి హామీ
- అందని ద్రాక్ష గానే మారింది

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరుప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, 19 85 , 90 సంవత్సరం నాటి నుండి, ఆలేరు పరిసర ప్రాంత ప్రజలు, ప్రజల చేత ఎన్నికైన స్థానిక ఎమ్మెల్యేలను, ఆయా ప్రభుత్వాలను కోరుతూనే ఉన్నారు. 100 పడకల ఆస్పత్రిని మాత్రం పాలకులు ఏర్పాటు చేయడం లేదు. ఆలేరు పరిసర ప్రాంత ప్రజలకు అందని ద్రాక్ష గానే మారింది. నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో ప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా తక్షణమే ఏర్పాటు పాలకపక్షం వారు ,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, పాలక పక్షంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కోర్తుంటారు.100 పడకల ఆసుపత్రిని ఆచరణలో మాత్రం చేసిన దాఖలాలు లేవు. జాతీయ రహదానికి అనుకొని పట్టణం హైదరాబాద్, వరంగల్ నగరాలకు సమాదూరంలో ఉన్నప్పటికీ, మండల పరిసర గ్రామాలు, ఇతర ప్రాంతాల నుండి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వేలాదిగా వస్తు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని మాత్రం పెంచడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి సరిపోవడం లేదని, వస్తున్న రోగులకు అనుకూలంగా వైద్య సిబ్బంది కొరత ఉందని, వివిధ రకాల రోగులకు చేసే వైద్య పరీక్షలకు సంబంధించిన నిపుణులు అందుబాటులో లేకపోవడం వలన ప్రైవేటు సెంటర్లను ఆశ్రయించవలసి వస్తుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు.ఐసీయూ సెంటర్ ఏర్పాట్లు జరిగినప్పటికీ అందుకు కావాల్సిన అనస్తీసీయా వైద్యుడు,సిబ్బంది నియమించకపోవడం వలన లక్షలాది రూపాయలు వెచ్చించినప్పటికీ ఐసీయూ సెంటర్ ప్రారంభం నోచుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.జాతీయ రహదారికి అనుకొని ఉండటం వలన, రోడ్డు ప్రమాదాల బారిన పడ్డటువంటి ప్రయాణికులు చికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నా, ప్రాథమిక చికిత్స చేసి, ఇతర ఆస్పత్రి పంపించాల్సిన వస్తుందని,ఐ సి యూ సెంటర్ అందుబాటులోకి వస్తే అత్యవసర సేవలద్వారా ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడవచ్చని, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ప్రజలు కోరుతున్నారు.

పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ ఉధృత ఉద్యమం

నవతెలంగాణ-ఆలేరుటౌను

విద్యార్థుల పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ సంఘం ఉద్యమాన్ని ఉధృతం చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఆరేండ్ల నుండి రూ.8 వేల కోట్ల పైగా ఫీజురీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలనికోరుతున్నారు.12 నెలలు నుండి తమకు అద్దె చెల్లించడం లేదని, యజమానులు ఆపోతున్నారు. దీంతో మూసివేసే పరిస్థితి నెలకొందన్నారు.ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఒక్కప్రక్క ఇంటిగ్రేడెడ్ గురుకులాలు అంటూనే, మరోపక్క గురుకులాల సమస్యలు పరిష్కారం చేయడం లేదని, అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు ఇప్పటికే అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు.విద్యార్థి సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

ఆలేరు మాజీ ఎమ్మెల్యేకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ హనుమంతు కె జెండగే చేతుల మీదుగా, సొసైటీ జిల్లా చైర్మెన్ వి.లక్ష్మీనరసింహారెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్‌కు శాలువాతో ఘనంగా సన్మానించారు.మెమోంటో అందజేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాలో రెడ్‌క్రాస్ సంస్థ యొక్క సభ్యత్వాలను ఎక్కువగా నమోదు చేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్‌ను అభినందించారు.నూతన సభ్యత్వాలు కలిగిన సభ్యులకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ క్రాస్ సొసైటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జెమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి

జెమిలీ ఎన్నికలు దేశానికి ప్రమాదవని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అన్నారు. మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. జెమిలీ ఎన్నికల వలన డబ్బు చాలా ఆదా అవుతుందని, పదేపదే ఎన్నికల వలన అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అర్థం పర్థం లేని వాదనను బీజేపీ చేస్తుందన్నారు. జమిలీ ఎన్నికల నమూనాను అమలు జరిపితే రాజ్యాంగం రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం, సమైక్య విధానాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదని చెప్తున్న బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని, వీటికి 2028 మళ్లీ ఎన్నికలు జరగవలసి ఉందన్నారు. అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. హిమాచల ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, తెలంగాణ, మిజోరాం, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅమీనా ప్రమీల సుజాత నిమ్మల సైదులు ఎల్లమ్మ పెంటమ్మ రమణ అరవింద్ కలమ్మ రక్తం అజీమా విజయ్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థి దశనుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన కోదాడ ఎస్ఆర్ఎం విద్యార్థులు



నవతెలంగాణ-కోదాడటౌన్

పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కోదాడ ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ రాము విద్యార్థులకు వివిధ రకాల ఆయుధాలను చూపుతు వాటి పనితీరును వివరించారు. చట్టాలపై అవగాహన కల్పించి పోలీస్ అధికారులు, సిబ్బంది విధులను వివరించారు. డయల్ 100, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రాముఖ్యతను మహిళల రక్షణకు షీ టీమ్స్, శాంతి భద్రతల పరిరక్షణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్ననాటి నుంచే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు.

38 క్వింటాల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

38 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని బుధవారం పోలీసులు పట్టుకున్నారు. త్రిపురారం మండలం మాటూరు గ్రామానికి చెందిన పాతలోజు బాలు తన ద్విచక్ర వాహనంపై క్వింటా బియ్యాన్ని బంగారుగడ్డ నుంచి తీసుకెళుతుండగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా చైతన్య నగర్ లోని ఓ గదిలో బియ్యం నిల్వ ఉంచినట్లు, అక్కడి నుంచి మొత్తం బియ్యాన్ని వెంకటాద్రిపాలెంలోని నరేందర్ కు విక్రయిస్తున్నట్లు విచారణలో తెలిపినట్లు సమాచారం. చైతన్య నగర్ కు వెళ్లి పరిశీలించగా మొత్తం 76 బస్తాల బియ్యం కనిపించింది. ఇది 38 క్వింటాలు ఉంటుందని సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ జావీద్ తెలిపారు. పిడిఎస్ బియ్యాని స్వాధీన పరుచుకొని గోదాంకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ ఎస్ఐ రాంబాబు తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా, అధికారంలోకి వస్తే 100 రోజులలోపు, ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా, రైల్వే గేట్ అండర్ పాస్ బ్రిడ్జ్ అసంపూర్తి నిర్మాణం పూర్తి చేయిస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రకటించారని, వెంటనే అమలు చేయాలని ఆలేరు అఖిలపక్ష కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలో అఖిలపక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు 10 నెలలకు కావస్తున్నదని, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించి అధికార ప్రకటన రాలేదని, రైల్వేగేట్ అండర్‌పాస్ బిడ్జి నిర్మాణం పూర్తి కాలేదని తెలిపారు.ఇది చాలా శోచనీయం ఎమ్మెల్యే ఓట్ల కోసమే ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ,గెలిచిన తర్వాత హామీలన్నీ గాలికి వదిలేస్తున్నారని చెప్పారు. ఓట్ల కోసమే హామీలు ఇస్తున్నారు తప్ప,అభివృద్ధిపై ఎలాంటి చిత్తశుద్ధి లేకపోవడం దీనికి నిదర్శనమని విమర్శించారు.ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై, రైల్వే గేట్ అండర్‌పాస్ అసంపూర్తి నిర్మాణం పై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి వైఖర్ని ఖండిస్తున్నామన్నారు. రైల్వే గేట్ అండర్ పాస్ పనులు పూర్తి చేయడంతో పాటు రెవెన్యూ డివిజన్ వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపు నూరి వీరేశం, కో కన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, మొరిగాడి శేఖర్,ఎండి సలీం,బాంబే రవి, కెమిడి ఉప్పలయ్యకళ్లెపు అడవయ్య ,పంగరవి, కట్ట సమరసింహారెడ్డి, బెజాడికుమార్, రవి, కామిటికారి అశోక్ సముద్రాల సత్యం తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి సెల్‌ఫోన్‌ను అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఆగస్టు 5వ తేదీ 2024వ రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ఫంక్షన్‌హాల్ పోగొట్టుకున్న రెండు మొబైల్ పోలీసులు ఐఎంఈఐ నెంబర్ ఆధారంగా పట్టుకొని వారికి బుధవారం అప్పగించారు. భువనగిరి రూరల్ ఎస్సై వి.సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆగస్టు 5వ తేదీ 2024 రోజున పట్టణ శివారులో గల శ్రీ రేణుకా ఎల్లమ్మ గుడి లో గల ఫంక్షన్ హాల్ నందు పోయినట్టువంటి మొబైల్స్ అనగా మీసాల నవీన్ , అరుణ్ సింగ్ లా మొబైల్స్ వారికి వెతికి ఇవ్వడం జరిగిందని, ఆ మొబైల్ వివో అట్టి మొబైల్ కాస్ట్ 20,999 , ఒప్పో మొబైల్ అట్టి మొబైల్ కాస్ట్ 18,999 మొబైల్ పోవడంతో భువనగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా వీళ్ళ మొబైల్ వివరాలు సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసి ఐ ఎమ్ ఈ ఐ నంబర్స్ ఆధారంగా అట్టి మొబైల్ ఆచూకీ కనిపెట్టి భాదితుడికి అతని మొబైల్‌ను భువనగిరి రూరల్ పోలీసులు అప్పగించారు. ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన భువనగిరి క్రైమ్ కానిస్టేబుళ్ జి.చెన్నకేశవులును భువనగిరి రూరల్ ఎస్ఐ వి.సంతోష్ కుమార్ అభినందిచారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే ఐ ఎం ఈ ఐ వివరాలు, బాధితుడి ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని భాధితులకు అందజేస్తామని ఎస్ఐ వి.సంతోష్ కుమార్ తెలిపారు.

పేరుకే సీసీఐ కొనుగోలుకేంద్రాలు

- క్వింటాల్ పత్తి కూడా కొనడం లేదు
- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-క్లాక్‌టవర్

జిల్లాలో పత్తి కొనుగోలుకేంద్రాలు ప్రారంభమైన ఎక్కడా రైతుల నుండి ఒక క్వింటాల్ పత్తి కూడా కొనుగోలు చేయకపోవడంతో దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని, వెంటనే పత్తి కొనుగోలుకేంద్రాలలో క్రయవిక్రయాలు జరగాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం పట్టణంలోని నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆరుగాలం కష్టపడి, పెట్టుబడులు పెట్టి పత్తి పండిస్తే తేమశాతం పేరుతో నాణ్యత లేదని సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తి కొనుగోలు చేయడం లేదన్నారు.దీంతో దిక్కులేక రైతులు రూ.5000లకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.గ్రామాలలో పత్తి కొనుగోలు దళారులు కొలతలలో మోసం చేస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది కానీ క్రయవిక్రయాలు జరగపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరంలో సరైన సమయంలో వర్షాలు రాక పోవడం వలన పంటచేతికి వచ్చేసరికి అకాలవర్షాలు వల్ల పంట దిగుబడి ఎకరానికి కేవలం రూ.5 క్వింటాలే వచ్చే పరిస్థితి ఉందన్నారు. దీంతో రైతులుతీవ్రంగా నష్టపోతున్నారన్నారు.ఇప్పటికైనా సీసీఐ కేంద్రాలలో పత్తిని కొనుగోలు చేసి పద్ధతిలో కల్పించాలని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం మర్రూరు, గోరెంకలపల్లి, మోదిని గూడెం, నరసింహపురం గ్రామాల్లో బుధవారం బీజేపీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యాణాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు విశేష స్పందన వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో యానాల శ్రీనివాస్‌రెడ్డి,గుడుగుంట్ల సాయన్న, నలిమేల లక్ష్మయ్య, బుడిగ సైదులు, చన్నగానిరాములు, బండమీద శ్రీకాంత్, నగేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని సుంకేనపల్లి గ్రామంలో యాకరి కృష్ణ భార్య వనజ బుధవారం అకాల మరణం చెందగా,నిరుపేద కుటుంబం కావడంతో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆవుల యాదయ్య రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ కక్కిరేణి బొందయ్య , సింగిల్ విండో డైరెక్టర్ యాకారి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా సగర సంఘం కమిటీ రద్దు

- నవంబర్ 3న జిల్లా ఎన్నికలు
- ఎన్నికల ప్రచార కమిటీ నియామకం

నవతెలంగాణ-చండూరు

నల్లగొండ జిల్లా సగర సంగం కమిటీని రద్దు చేస్తున్నట్లు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ప్రకటించారు. చండూర్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. జిల్లా అధ్యక్షులు గంటకృష్ణ సగర అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇప్పటివరకు ఐదేండ్లుగా పనిచేసిన జిల్లా కమిటీ కాలపరిమితి పూర్తి కావడంతో రద్దు చేస్తున్నట్లు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది అన్నారు. జిల్లా నూతన కమిటీ నవంబర్ 3న ఏర్పాటు చేయనున్నట్లు అందుకు ఎన్నికలు జరపనున్నట్లు కార్యవర్గం తీర్మానం ఆమోదించింది. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్‌గా రాష్ట్ర కమిటీ లో పనిచేస్తున్న సందుపట్ల లక్ష్మణ్ సగర కన్వీనర్ గా కో కన్వీనర్లుగా కల్లెట్ల చిన్న మారయ్య సగర, గంటకృష్ణ సగర, గంట రాములు సగర లు నియమితులయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యంసగర, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి శివప్రసాద్ సగర, కోశాధికారి దయాసగర, సీనియర్ సంఘ నాయకులురవికుమార్ సగర, కంచర్లఅంజయ్య సగర, రామకృష్ణ సగర, కరుణాకర్ సగర, నాగరాజు సగర, ప్రవీణ్‌సగర, గంట శ్రీనివాస్‌సగర, పెండాల వెంకటేష్‌సగర, బల్గూరి లక్ష్మయ్య సగర, కొలుగూరి లింగయ్య సగర తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి అని మండల పరిధిలోని గణపవరం గ్రామ వరవర రంగనాయక భాష నులయం గ్రంథాలయ చైర్మన్ వట్టికూటీ వెంకటేశ్వర్లు బుధవారం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థకు చైర్మన్‌గా ఎన్నికైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగవీటి రామారావు వారి నివాసము వద్ద మర్యాదపూర్వకంగా శాలువా పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

ఆదాని అంబుజా సిమెంటు పరిశ్రమను తక్షణమే రద్దు చేయాలి

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమకు ప్రజాభిప్రాయ సేకరణ బుధవారం నిర్వహించారు.పెద్దకాపర్తి అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజలు పాల్గొని ముక్తకంఠంతోటి ఆదానీ అంబుజా సిమెంటు పరిశ్రమను రద్దు చేయాలని పెద్ద ఎత్తున బ్యానర్లతో, ప్లేకార్డులు, నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేస్తూ గో బ్యాక్ ఆదాని, గో బ్యాక్ అంబుజా సిమెంట్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు కాటం వెంకటేశం, మర్రి జలంధర్‌రెడ్డి, చేకూరి గణేష్ మాదిగ, పొట్లపల్లి నర్సింహ,పొట్లపల్లి చిన్న స్వామి, ముద్దసాని రమణారెడ్డి, నీలకంఠం లింగస్వామి, చింతకింది తిరుమలయ్య, మాచర్ల యాదగిరి,ఆవుల జానయ్య, కుర్రు సత్తయ్య, పున్న విష్ణు,బండారు వెంకన్న, ఏర్పుల దామోదర్ , మోర ధనంజయ,తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరిస్తే ప్రభుత్వ పతనం తప్పదు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాష్ట్రవ్యాప్తంగా మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న 6,500 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ విద్యార్థులకు కదం తొక్కారు.ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ధర్నాకు జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణతో కలిసి మాట్లాడారు.ఈ నెల 27లోపు నిధులు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాదిమంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధిస్తామని హెచ్చరించారు. అంతకుముందు జిల్లాకేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి జూనియర్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్,నాయక్,జిల్లా కోశాధికారి గాదెపాక సూర్య తేజ,జిల్లా కార్యవర్గ సభ్యులు సురిగి వినయ్, ఇస్కిలామహేందర్,చాపల విప్లవ్, జిల్లా సమితి సభ్యులు ఎర్రవినయ్,వట్టెపు శివకుమార్, కాంపల్లి భాను,రూపవత్ విష్ణు,రమావత్ శ్రీకాంత్, ధనావత్ మనోజ్, లావుడి శ్రీధర్, బొమ్మకంటి శివప్రసాద్, బోగరి రవితేజ,అరుణ్,వీరేష్, శ్రీపాదం, దశరథ్, సిద్దు, మాధవి, అంజలి, అనూష, లక్ష్మీ, ప్రియా, స్వాతి, రేష్మ సోనియా, శ్రీజ పాల్గొన్నారు.

కులాంతరాలు లేని సమాజం కోసం ముందుకు సాగుదాం



- ఎంఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేశ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మనిషిని మనిషి ఇష్టపడి కలిసి జీవిస్తామనే చేసుకున్న ఒప్పందమే పెండ్లి అని,కులాంతరాలు లేని సమాజం కోసం ముందుకు సాగుదామని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేశ్ అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్‌లో కులాంతర వివాహితుల సంక్షేమసంఘం, సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెదవూర మండలం దళిత సామాజికవర్గానికి చెందిన హరి ప్రసాద్, నకిరేకల్ నియోజకవర్గం బీసీ సామాజిక వర్గానికి చెందిన రాజేశ్వరిల వివాహం చేశారు.వీరిద్దరు పరస్పరం ఇష్టపడి కులాంతర వివాహితుల సంక్షేమసంఘాన్ని ఆశ్రయించడంతో ఆదర్శ వివాహం చేయడం జరిగిందన్నారు.ఈ కులాంతర వివాహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బైరి నరేష్ మాట్లాడుతూ పెళ్లి అనే బంధం ఈ సమాజాన్ని ముంధుకు తీసుకుపోయే విధంగా ఉండాలని,సమాజానికి ప్రాథమిక మెట్టు కుటుంబమన్నారు.వివాహ బంధాలను కులంతో ముడిపెట్టి మానవ సంబంధాలలో అంతరాలను సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి కులాంతర వివాహాల ద్వారానే కులనిర్మూలన జరిగి సమసమానత్వం సాధ్యమైతుందని బాబాసాహెబ్ అంబేద్కర్ అన్న విషయాన్ని గుర్తు చేశారు.భారతదేశం లో కులం అన్ని రంగాలలో పట్టిపీడిస్తుందన్నారు.మనువాదులు సృష్టించిన నిచ్చనమెట్ల కులవ్యవస్థ ఈ దేశంలో పెద్దజబ్బును సృష్టించిందన్నారు.ఈ దేశంలో వివాహాలు ఆర్థికంతో ముడిపడి ఉన్నాయని, వాటికి ముగింపు పలకాల్సిన అవసరం ఉందన్నారు.కులాంతర వివాహాలు చేసుకున్న జంటలపై ఆధిపత్య వర్గాల వారి దాడులు పెరిగిపోతున్నాయని, అలాంటి వారికి రక్షణకల్పించడంలో పాలనా వ్యవస్థలు వైఫల్యం చెందుతున్నాయన్నారు.యువత ప్రేమ ఆకర్షణలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజంలో ఆదర్శంగా ఉండేవిధంగా వివాహాలు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బొర్ర సుధాకర్, కులాంతర వివాహితుల సంక్షేమసంఘం జిల్లా కార్యదర్శి, బొల్లెపల్లి రిటైర్డ్ ఉద్యోగి దున్నా యాదగిరి, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, తెలంగాణప్రదేశ్ ఎరుకలసంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి భిక్షమయ్య, బీసీవిద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్‌గౌడ్,ఏఈ చిట్యాల రాజు, పీడీఎస్‌యూ పూర్వ అధ్యక్షులు ఇందూరి సాగర్, మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము లక్ష్మీనారాయణ, తెలంగాణస్టూడెంట్‌యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి, కేవీపీఎస్ నాయకులు బొల్లు రవీందర్, గాదె నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఎంసీ సభ్యులను విస్మరించిన చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పార్లమెంట్ తీర్మానంతో చట్టం పరిధిలోకి వచ్చిన సంస్థ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల పట్ల వివక్ష చూపడం, కనీసం వారికి గుర్తింపు ఇవ్వకపోవడం చాలా విచారించదగ్గ విషయమని జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం భువనగిరి శివారులోని ఒక ప్రయివేట్ ఓ హోటల్‌లో నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో మేనేజ్‌మెంట్ సభ్యులను కనీసం సభకు పరిచయం చేయకపోవడం, జిల్లా చైర్మెన్ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని తెలిపారు. జిల్లా సర్వ సభ్య సమావేశానికి, సాధారణ సభ్యులతో పాటు, మొత్తం 15 మంది జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు హాజరైనా, వారిని వేదిక మీదకు పిలువకపోవడం, కనీసం సభకు పరిచయం చేయకపోవడం, వారిని కేవలం సాధారణ సభ్యులుగానే గుర్తించడం, జిల్లా చైర్మెన్ సభ్యుల పట్ల చూపెడుతున్న వివక్షగా భావిస్తున్నామని తెలిపారు.తనకు నచ్చిన వారితో అతిథులకు బొకేలు ఇప్పించడం, సన్మానం చేయించడం సరైన పద్ధతి కాదన్నారు.అంతర్జాతీయ సేవాసంస్థగా గుర్తింపు పొందిన సంస్థకు సుమారు 200 మందిని సభ్యులను పరిచయం చేసిన, మాజీ ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశానికి హాజరైనా ఆ మాజీ ఎమ్మెల్యేను వేదిక మీదకు పిలవకపోవడం, సంస్థకు తీవ్ర నష్టం కల్గించే విషయమని తెలిపారు.జిల్లా చైర్మెన్ ఒకే సామాజిక వర్గానికే ఎక్కవ ప్రాధాన్యత ఇవ్వడం, సంస్థలో రాజకీయ జోక్యాన్ని ప్రోత్సహించడం, బంధుప్రీతితో, ఇష్టానుసారం సంస్థను నడిపిస్తున్న విషయంపై జిల్లా కలెక్టర్, రాష్ట్ర గవర్నర్‌ల దృష్టికి తీసుకెళ్తామని సంస్థ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గవర్నర్‌ను కోరుతామన్నారు.



వేధింపు కేసులో రవితేజను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన పోలీసులు

- రూ.2లక్షలు వసూలు చేసినట్టు ఒప్పుకున్న నిందితుడు రవితేజ

నవతెలంగాణ-మునుగోడు

మండలకేంద్రానికి చెందిన యాసరాని శివ ఈనెల 15న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో మృతుడి తండ్రి వీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మునుగోడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని నిందితుడు పందుల రవితేజ ను అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు చండూర్ సీఐ ఏ వెంకటయ్య తెలిపారు. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.. మండలకేంద్రంలోని 78వ సర్వేనెంబర్‌లో యాసరాణి వీరయ్య నూతనంగా ఇంటి నిర్మాణం చేసుకుం టుండడంతో మండల కేంద్రానికి చెందిన పందుల రవితేజ ఇంటి నిర్మాణానికి అడ్డుపడుతూ డబ్బులను డిమాండ్ చేసి , తమ కుటుంబాన్ని వేధింపులకు గురి చేసినందుకు తమ కుమారుడు వేధింపులను తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు.పందుల రవితేజను అరెస్టు చేసి విచారణ చేపట్టగా డబ్బును డిమాండ్ చేసినట్లు నిందితుడు ఒప్పుకోవడంతో బెదిరింపులతో వసూలు చేసిన రూ.2 లక్షల నగదులో మిగిలిన రూ.2 వేలను , రెండు సెల్ ఫోన్లు , ఒక బైకును స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును ఛేదించినమునుగోడు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు, హెడ్‌కానిస్టేబుల్ సైదులు,స్వర్ణనాయక్, కానిస్టేబుల్ రమణారెడ్డి, రామనర్సింహ, హోంగార్డ్ జూబేర్‌పాషా లను ఎస్పీ,డీఎస్పీ, సీఐ అభినందించారు.